# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జ జనం జన శ్రేయస్సే మా ధ్యేయం



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 106 అసోసియేట్ ఎడిటర్ : మార్పు సాయి కుమార్ పేజిలు : 8, వెల రూ. 5, గురువారం - 25 - జూలై - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad


## తుంగభద్రకు భారీగా వరద తాకిడి..



ఎగువ నుంచి భారీగా వరద పరవళ్లు తొక్కుతుండటంతో 10 గేట్లు ఎత్తి దిగువకు 18,686 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ప్రస్తుతం డ్యామ్‌లో 98.961 టీఎంసీల నీరు నిల్వ ఉందని,

2లో

## నడుములోతు నీళ్లలో వెళ్లి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వైఎస్ షర్మిల..



- గ్రామంలో నీట మునిగిన పంటపొలాలను చూసి ఆవేదన వ్యక్తంచేశారు.
- భారీ వర్షాలతో ఆంధ్రప్రదేశ్‌లో వరదలు పోటెత్తాయి.
- నడుము లోతు నీళ్లలో పొలాల్లోకి వెళ్లి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు

భారీ వర్షాలతో ఆంధ్రప్రదేశ్‌లో వరదలు పోటెత్తాయి. మిగతా..2లో

## రాహుల్ గాంధీని కలిసిన రైతు నేతల బృందం



- రాహుల్‌గాంధీని పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో బుధవారం రైతు నేతల బృందం
- పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కి చట్టపరమైన హామీ
- ఆగస్టు 15 భారత స్వాతంత్ర్య దినోత్సవం రోజున దేశవ్యాప్తంగా ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించాలని రైతులు యోచిస్తున్నారు.

న్యూఢిల్లీ : లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీని పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో బుధవారం రైతు నేతల బృందం కలిసింది. పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కి చట్టపరమైన హామీని అందించడం వంటి తమ దీర్ఘకాలిక డిమాండ్లను పరిష్కరించేందుకు

# వైసీపీ ఎక్సైజ్ పాలసీపై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ఆగ్రహం..

- వైసీపీ హయాంలో తెచ్చిన ఎక్సైజ్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు.
- జగన్ ప్రభుత్వం మద్యం విషయంలో అడుగడుగునా తప్పిదాలు చేసిందని ముఖ్యమంత్రి ధ్వజమెత్తారు.
- గడిచిన ఐదేళ్లలో రాష్ట్రానికి తీవ్ర ఆర్థిక నష్టం చేశారని మండిపడ్డారు.
- 2014లో టీడీపీ ప్రభుత్వంలో మద్యం షాపులు తగ్గిస్తే 2019వైసీపీ హయాంలో వాటి సంఖ్య మళ్లీ పెంచారని ధ్వజమెత్తారు.
- ఏపీలో గత ఐదేళ్లపాటు జరిగిన పరిణామాలు 25సంవత్సారాలపాటు కూడా మనం కోలుకోలేం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబీ సమావేశాల్లో గత వైసీపీ హయాంలో తెచ్చిన ఎక్సైజ్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. శ్వేతపత్రం విడుదల సందర్భంగా ఆయన వైసీపీ మద్యం పాలసీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం మద్యం విషయంలో అడుగడుగునా తప్పిదాలు చేసిందని ముఖ్యమంత్రి ధ్వజమెత్తారు. ఇష్టం వచ్చినట్లు రేట్లు పెంచి పేదల జేబులు చోరీ చేశారని అసహనం వ్యక్తం చేశారు. పిచ్చిపిచ్చి బ్రాండ్లు తీసుకువచ్చి పేదల జీవితాలతో ఆడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నగదు చెల్లింపులో ఆన్ లైన్ విధానం పెట్టకుండా మరో తప్పిదం చేసిందన్నారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రానికి తీవ్ర ఆర్థిక నష్టం చేశారని మండిపడ్డారు. 2014లో టీడీపీ ప్రభుత్వంలో మద్యం షాపులు తగ్గిస్తే 2019వైసీపీ హయాంలో వాటి సంఖ్య మళ్లీ పెంచారని ధ్వజమెత్తారు. మద్యం ధరలను సైతం 75శాతం పెంచారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి చాలా భయంకరంగా ఉందని, అందుకే బడ్జెట్ కూడా వెంటనే ప్రవేశపెట్టలేక పోతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. నిన్న(మంగళవారం) కేంద్రం ప్రత్యేకంగా ఏపీకి బడ్జెట్‌లో కేటాయింపులు చేశారని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్రం ఇచ్చినా మనం మ్యానేజ్ చేసినా అది తాత్కాలిక వెసులుబాటు మాత్రమే అని సీఎం అన్నారు. మనం కష్టపడి సంపాదించుకోగలిగితేనే శాశ్వత వెసులుబాటు వస్తుందని చెప్పుకొచ్చారు. ఇప్పటికే పోలవరం, అమరావతి విధ్వంసం, విద్యుత్ శక్తిపై వైట్ పేపర్, ఇసుక భూగర్భ ఖనిజ సంపదలపై మరో వైట్ పేపర్ పబ్లిష్ చేసినట్లు వెల్లడించారు. శాసనసభ ఏపీ ప్రజలకు జవాబుదారీగా ఉండాలని,

2లో

## ఏపీ శాసనసభలో కొత్త సంప్రాదాయానికి శ్రీకారం.

- దేశంలో ఎన్ని భాషలున్నా.. తెలుగుభాష ప్రత్యేకతే వేరు.
- ఏపీ అసెంబ్లీలో చోటుచేసుకున్న అరుదైన ఘటన మాతృభాష
- స్వచ్ఛమైన తెలుగులో ఆయన మాట్లాడుతుంటే సభలో మంత్రులు, ఎమ్మెల్యేలంతా ఆశ్చర్యపోయారు.



# జర్నలిస్టులు గళం విప్పాలి.. ఢిల్లీ ధర్నాలో జగన్

- రాష్ట్రంలోని పరిస్థితులపై జంతర్ మంతర్ వద్ద ఫోటో, వీడియో ఎగ్జిబిషను
- జగన్‌తో ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ధర్నాలో పాల్గొన్నారు.
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాదాపు 30 వరకు హత్యలు జరిగాయని అన్నారు.
- ధర్నాలో భాగంగా ఏపీ సర్కార్‌పై జగన్ విరుచుకుపడ్డారు.



వివరాలు 2లో..

- జర్నలిస్టులు ఇకనైనా గళం విప్పాలని వైసీపీ అధినేత జగన్ పేర్కొన్నారు.

న్యూఢిల్లీ, జూలై 24: ఏపీలో శాంతి భద్రతలు అదుపు తప్పాయని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన మిగతా..2లో

# మహిళా సర్పంచ్‌ను వేధించిన ఘటనపై విచారణకు పవన్ ఆదేశం..

- పంచాయతీ నిధులు స్వాహా చేసిన ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు.
- ఎన్డీయే పాలనలో కచ్చితంగా పంచాయతీలను బలోపేతం చేస్తామని అన్నారు.
- ఘటనపై విచారణ చేపట్టి తగిన న్యాయం చేస్తామని మహిళా సర్పంచ్‌కు హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.



అమరావతి: నెల్లూరు జిల్లా ముత్తుకూరు సర్పంచ్ బూదూరు లక్ష్మి సంతకాన్ని ఫోర్జరీ చేసి పంచాయతీ నిధులు స్వాహా చేసిన ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. మహిళా సర్పంచ్?ను కులం పేరుతో దూషించి బెదిరింపులకు పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వైకాపా నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, అతని అనుచరులు తన సంతకాలు ఫోర్జరీ చేసి దూషించారంటూ

2లో

## ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం.. మద్యం అక్రమాలపై సీఐడీ విచారణకు ఆదేశం



- బుధవారం ఏపీ అసెంబ్లీ సమావేశాల మూడో రోజున మద్యం అక్రమాలపై చంద్రబాబు శ్వేత పత్రాన్ని విడుదల చేశారు.
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో మద్యం అక్రమాలపై అసెంబ్లీలో ప్రజంటేషన్ ద్వారా వివరించారు.
- మద్యం ధరలు పెంచి వచ్చిన వేలాది కోట్ల రూపాయాల సొమ్మును వైసీపీ నేతలు దోచుకుతిన్నారని ఆరోపించారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు బీఆర్ఎస్ బృందం..



- అసెంబ్లీ నుంచి భారీ ర్యాలీగా ప్రత్యేక బస్సుల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లనున్నారు.
- ఎల్లుండి 10గంటలకు కన్నెపల్లి పంపు హౌజ్, 11గంటలకు మేడిగడ్డ బ్యారేజీ సందర్శిస్తారు.
- పదిలక్షల క్యూసెక్కుల నీళ్లు తట్టుకుని మేడిగడ్డ నిలబడినట్లు ఆయన చెప్పుకొచ్చారు.

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శించేందుకు మిగతా..2లో

## కేసీఆర్‌తో కలిసి ఢిల్లీలో ధర్నా చేస్తా: సీఎం రేవంత్ సవాల్



2లో

తెలంగాణ రాష్ట్రానికి నిధుల కోసం ఢిల్లీలో దీక్ష చేయాలని బీఆర్ఎస్? వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన డిమాండ్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అంగీకరించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తాను దేశరాజధాని జంతర్‌మంతర్ వద్ద దీక్ష చేసేందుకు సిద్ధమని ప్రకటించారు. అయితే, ప్రతిపక్ష నేతగా కేసీఆర్ వస్తే.. ప్రభుత్వాధినేతగా తాను వస్తానని రేవంత్ చెప్పారు. రాష్ట్రానికి నిధుల కోసమైనా కేసీఆర్ ముందుకు రావాలన్నారు. కేసీఆర్‌తో కలిసి ఢిల్లీలో ధర్నా చేస్తానని సీఎం రేవంత్ తెలిపారు. మీరే తేదీని డిసైడ్ చేయండి దీక్షకు మేం సిద్ధమంటూ సీఎం రేవంత్? రెడ్డి స్పష్టం చేశారు?. రాష్ట్రానికి నిధులు తెచ్చుడో, సచ్చుడో తేల్చుకుందామని రేవంత్ బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావుకు సవాల్ విసిరారు.

- రాష్ట్రానికి నిధుల కోసమైనా కేసీఆర్ ముందుకు రావాలన్నారు.
- రాష్ట్ర ప్రయోజనాల కోసం తాను దేశరాజధాని జంతర్‌మంతర్ వద్ద దీక్ష
- కేసీఆర్‌తో కలిసి ఢిల్లీలో ధర్నా చేస్తానని సీఎం రేవంత్ తెలిపారు.
- ప్రభుత్వాధినేతగా తాను వస్తానని రేవంత్ చెప్పారు.
- ఎన్నో పోరాటాలు చేసి రాష్ట్ర ప్రజలు తెలంగాణ సాధించుకున్నారన్న ముఖ్యమంత్రి..
- రాష్ట్రానికి నిధులు తెచ్చుడో, సచ్చుడో తేల్చుకుందామని రేవంత్ బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావుకు సవాల్ విసిరారు.

## రాహుల్ గాంధీని కలిసిన రైతు నేతల బృందం

(మొదటి పేజి తరువాయి..)

ప్రైవేట్ మెంబర్ బిల్లును పార్లమెంటులో ప్రతిపాదించాలని కోరినట్లు తెలుస్తోంది. పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన12 మంది రైతు నాయకులు ఆయా రాష్ట్రాల్లోని రైతాంగ సమస్యల్ని రాహుల్‌కి వివరించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కె.సి వేణుగోపాల్, పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి చరణ్‌జింత్ సింగ్ చన్నీ, పంజాబ్ కాంగ్రెస్ చీఫ్ అమరీందర్ సింగ్ రాజా వారింగ్, కాంగ్రెస్ నేతలు సుఖ్జిందర్ సింగ్ రంధావా, గుర్జీత్ సింగ్ ఔజ్లా, ధరమ్‌వీర్ గాంధీ, అమర్‌సింగ్, దీపేందర్ సింగ్ హుడా, జై ప్రకాష్ తదితరలు పాల్గొన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా నాయకులు సోమవారం మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త నిరసనను ప్రారంభిస్తామని ప్రకటించారు. ఇందులో దిష్టిబొమ్మలను దహనం చేస్తారు. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన ప్రైవేట్ బిల్లులకు మద్దతుగా లాంగ్‌మార్చ్ నిర్వహిస్తామని రైతు సంఘాలు ప్రకటించాయి. ఢిల్లీలో విలేకరుల సమావేశంలో ఈ ప్రకటన చేశారు. తమ నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఆగస్టు 15 భారత స్వాతంత్ర్య దినోత్సవం రోజున దేశవ్యాప్తంగా ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించాలని రైతులు యోచిస్తున్నారు. ర్యాలీ సందర్భంగా కొత్త క్రిమినల్ చట్టాల కాపీలను దహనం చేస్తారు. ఆగస్టు 31 నాటికి రైతుల 'ఢిల్లీ చలో' పాదయాత్ర 200వ రోజుకు చేరుకుంటుందని సంయుక్త కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా నాయకులు తెలిపారు. దీనికి మద్దతుగా ఖనౌరీ, శంభు వంటి ప్రాంతాల ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1న ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ జిల్లాలో భారీ ర్యాలీతో ప్రారంభమయ్యే భారీ ర్యాలీల శ్రేణికి కూడా ఈ సంస్థలు ప్రణాళికలు ప్రకటించాయి. దీని తర్వాత హర్యానాలోని జింద్ జిల్లాలో సెప్టెంబర్ 15, 2024న పిప్లిలో 22న ర్యాలీలు జరుగుతాయి. ఈ సంవత్సరం ప్రారంభంలో, ఫిబ్రవరిలో, కనీస మద్దతు ధర కోసం చట్టపరమైన హామీతో సహా వివిధ డిమాండ్లకు మద్దతుగా రైతు సంఘాలు ఢిల్లీకి మార్చ్‌ను ప్రకటించడంతో హర్యానా ప్రభుత్వం అంబాలా-న్యూఢిల్లీ జాతీయ రహదారిపై బారికేడ్లు వేసింది. కొద్దిరోజులుగా హర్యానా సరిహద్దుల్లో వారిని నిలిపివేసినప్పటికీ, రైతుల నిరసన రెండవ దశ ఇప్పటికే ప్రారంభమైంది.

## కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు బీఆర్ఎస్ బృందం..

(మొదటి పేజి తరువాయి..)

గురువారం రోజున బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం వెళ్లనుంది. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బడ్జెట్ ప్రసంగం ముగిసిన వెంటనే వారంతా బయలుదేరనున్నారు. అసెంబ్లీ నుంచి భారీ ర్యాలీగా ప్రత్యేక బస్సుల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లనున్నారు. కాళేశ్వరం చేరుకుని మొదటగా రిజర్వాయర్ సందర్శిస్తారు. అనంతరం గురువారం రాత్రి రామగుండంలో బీఆర్ఎస్ బృందం బస చేయనుంది. ఎల్లుండి 10గంటలకు కన్నెపల్లి పంపు హౌజ్, 11గంటలకు మేడిగడ్డ బ్యారేజీ సందర్శిస్తారు. అనంతరం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలు ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో ఈ పర్యటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కాళేశ్వరంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని గులాబీ శ్రేణులు మండిపడుతున్నారు. ప్రాజెక్టు పగుళ్లు, ఇసుకలో కూరుకుపోతోందంటూ చేసే ప్రచారాలు మానుకోవాలని హితవు పలుకుతున్నారు. మేడిగడ్డ ప్రాజెక్టును బీఆర్ఎస్ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సోమవారం రోజున సందర్శించారు. పదిలక్షల క్యూసెక్కుల నీళ్లు తట్టుకుని మేడిగడ్డ నిలబడినట్లు ఆయన చెప్పుకొచ్చారు. దీనిపై తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఆధ్వర్యంలోనూ బృందం పర్యటనకు వెళ్లనుండడంతో రాజకీయంగా ఆసక్తి వాతావరణం నెలకొంది.

## ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం..
## మద్యం అక్రమాలపై సీఐడీ విచారణకు ఆదేశం

(మొదటి పేజి తరువాయి..)

అమరావతి : వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం అక్రమాలపై ఏపీ ప్రభుత్వం సీఐడీ విచారణకు ఆదేశించింది. లోతైన విచారణ తరువాత ఈ అంశాన్ని ఈడీ కి సిఫార్సు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. బుధవారం ఏపీ అసెంబ్లీ సమావేశాల మూడో రోజున మద్యం అక్రమాలపై చంద్రబాబు శ్వేత పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో మద్యం అక్రమాలపై అసెంబ్లీలో ప్రజంటేషన్ ద్వారా వివరించారు. మద్యం ధరలు పెంచి వచ్చిన వేలాది కోట్ల రూపాయాల సొమ్మును వైసీపీ నేతలు దోచుకుతిన్నారని ఆరోపించారు. పేదవాడి బలహీనతను ఆసరగా చేసుకుని నాణ్యత లేని లోకల్ బ్రాండ్లు తీసుకొచ్చి విచ్చలవిడిగా విక్రయించారని, దీని వల్ల ప్రజలు అనారోగ్యానికి గురయ్యారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఎక్సైజ్ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేస్తామని, సరైన పాలసీలు తీసుకొచ్చి పేదలకు అందుబాటులో మద్యం లభించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అంతకు ముందు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో మద్యం అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మద్యం ద్వారా రాష్ట్రానికి వస్తున్న ఆదాయంలో మద్యానికి బానిసలైన వారి కోసండీ అడిక్షన్ సెంటర్లు ఏర్పాటుకు 10 శాతం కేటాయించాలని సూచించారు. అసెంబ్లీలో అధికార పార్టీ సభ్యులు లేవనెత్తే ప్రశ్నలకు సమాధానం చెప్పవలసి వస్తుందన్న భయంతో వైసీపీ నాయకులు సమావేశం నుంచి పారిపోయారని ఎద్దేవా చేశారు.

## వైసీపీ ఎక్సైజ్ పాలసీపై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ఆగ్రహం...

(మొదటి పేజి తరువాయి..)

సంక్షేమం, అభివృద్ధి సమతూల్యంగా ముందుకు వెళ్లాలని చంద్రబాబు చెప్పారు. ఏపీలో గత ఐదేళ్లపాటు జరిగిన పరిణామాలు 25సంవత్సారాలపాటు కూడా మనం కోలుకోలేం అన్నట్లుగా ఉన్నాయని సీఎం అన్నారు. పాలకుడు ఎలా ఉండకూడదో, పాలన ఎలా ఉండకూడతో గత ప్రభుత్వం హయాం ఒక కేస్ స్టడీ అవుతుందని ఎద్దేవా చేశారు. అవసరార్థంతో కొందరు తప్పలు చేస్తారు, అత్యాసతో మరికొందరు తప్పలు చేస్తారు, కానీ గత ఐదేళ్లు డబ్బుల ఉన్మాదంతో తప్పులు చేశారని మండిపడ్డారు. అందుకే బాధ, ఆవేదనతో ఇవాళ ఎక్సైజ్‌పై శ్వేతపత్రం విడుదల చేస్తున్నట్లు అసెంబ్లీ వేదికగా ప్రకటించారు.

## ఏపీ శాసనసభలో కొత్త సంప్రాదాయానికి శ్రీకారం.

(మొదటి పేజి తరువాయి..)

తెలుగు భాష గొప్పతనాన్ని, భాషలో మాధుర్యాన్ని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. దేశంలో ఎన్ని భాషలున్నా.. తెలుగుభాష ప్రత్యేకతే వేరు. మారుతున్న కాలంలో మాతృభాషను మర్చిపోతున్న వేళ.. ఏపీ అసెంబ్లీలో చోటుచేసుకున్న అరుదైన ఘటన మాతృభాష ప్రేమికులకు మిక్కిలి సంతోషానిస్తోంది. శాసనసభలో బిల్లులు ప్రవేశపెట్టే సమయంలోనూ, ఆమోదం సమయంలోనూ పూర్తిగా తెలుగు భాషను ఉపయోగించాలనే ఉద్దేశంతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన ప్రయత్నంపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. స్వచ్ఛమైన తెలుగులో ఆయన మాట్లాడుతుంటే సభలో మంత్రులు, ఎమ్మెల్యేలంతా ఆశ్చర్యపోయారు. ఒక్క ఆంగ్లపదాన్ని వాడకుండా అయ్యన్నపాత్రుడు రెండు బిల్లులను సభలో ప్రవేశపెట్టాలని సంబంధిత మంత్రులను కోరడంతో పాటు.. బిల్లులు ఆమోదం పొందాయని ఆయన తెలుగులోనే ప్రకటించారు. జనసేన, వైసీపీ పార్టీలకు సంబంధించి విప్, శాసనసభ పక్ష నేతల నియామకాలకు సంబంధించిన సమాచారం తనకు అందిందంటూ ఆయన పూర్తిగా తెలుగులోనే చదివారు. రెండు పార్టీల నుంచి తనకు వర్తమనానాలు అందయంటూ అయ్యన్నపాత్రుడు చేసిన భాష ప్రయోగంపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## తుంగభద్రకు భారీగా వరద తాకిడి..

(మొదటి పేజి తరువాయి..)

ఎగువన ఎడతెరపిలేని వర్షాల కారణంగా కర్ణాటకలోని తుంగభద్ర జలాశయానికి భారీగా వరద వస్తోంది. దాంతో అధికారులు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా 10 గేట్లను ఎత్తారు. ఎగువ నుంచి భారీగా వరద పరవళ్లు తొక్కుతుండటంతో 10 గేట్లు ఎత్తి దిగువకు 18,686 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఇవాళ ఎగువ నుంచి తుంగభద్ర డ్యామ్‌కు 87,700 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోంది. అవుట్ ఫ్లో 18,686 క్యూసెక్కులు దిగువకు ప్రవహిస్తోంది. ప్రస్తుతం డ్యామ్‌లో 98.961 టీఎంసీల నీరు నిల్వ ఉందని, 1631.28 అడుగుల మేర నీటి మట్టం ఉందని డ్యామ్ సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు. ఎగువ నుంచి మరింత వరద వచ్చే అవకాశం ఉందని ఆయన చెప్పారు. అవసరమైతే మరిన్ని గేట్లు ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేస్తామని వెల్లడించారు. తుంగభద్ర డ్యామ్ పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 100.788 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 98.961 శాతం టీఎంసీల నీరు నిలువ ఉన్నది. అదేవిధంగా డ్యామ్ పూర్తి నీటి మట్టం 1633 అడుగులు కాగా.. ఇప్పుడు ఆ నీటి మట్టం 1631.28 అడుగులకు చేరింది.

## కేసీఆర్‌తో కలిసి ఢిల్లీలో ధర్నా చేస్తా:
## సీఎం రేవంత్ సవాల్

(మొదటి పేజి తరువాయి..)

చావు నోట్లో తల పెట్టి తెలంగాణ తెచ్చామని తామెప్పుడూ పదే పదే చెప్పలేదన్నారు. రూ.100 పెట్టి పెట్రోల్ కొన్నారు కానీ, అగ్గిపెట్టి కొనలేదని హరీశ్ రావుపై పరోక్ష విమర్శలు చేశారు. అగ్గిపెట్టి మర్చిపోయినట్టు నటించి అమాయక విద్యార్థులను బలిగొనలేదని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు కేటాయించని అంశంపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్ష నేతల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం ' తీర్మానంపై మాట్లాడిన సీఎం రేవంత్? రెడ్డి.. కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. రాజ్యాంగంలోని సమాఖ్య స్ఫూర్తిని కేంద్రం కాపాడాలని రేవంత్ కోరారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం దశాబ్దాల పాటు సమాఖ్య స్ఫూర్తిని కాపాడిందని, అన్ని రాష్ట్రాల్లో భారీ సాగునీటి ప్రాజెక్టులను నిర్మించిందని చెప్పుకొచ్చారు. భాక్రానంగల్, నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిందని తెలిపారు. ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్‌ను ప్రధానిగా చేసి దేశాన్ని పరిపుష్టం చేసిందని, భారత్ ఆర్థికంగా నిలదొక్కుకుందని తెలిపారు. ఎన్నో పోరాటాలు చేసి రాష్ట్ర ప్రజలు తెలంగాణ సాధించుకున్నారన్న ముఖ్యమంత్రి.. తెలంగాణ అభివృద్ధి కోసం పునర్విభజన చట్టంలో ఎన్నో అంశాలు పెట్టారని గుర్తుచేశారు. అయితే, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. నిలదీసి అడగాల్సిన రాష్ట్రప్రభుత్వం గతంలో పదేళ్లు పట్టించుకోలేదని బీఆర్ఎస్‌పై మండిపడ్డారు.

# బడ్జెట్‌తో ఏపీకి జరిగే లాభం ఎంత..?
# కేంద్రం నిజంగానే మెలికలు పెట్టిందా..




కేంద్రప్రభుత్వం రూ.48,20,512 కోట్లతో 2024-25 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. రైతులు, యువత, మహిళలు, పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని బడ్జెట్‌ను రూపొందించింది. గతానికి భిన్నంగా మోదీ ప్రభుత్వం ఈసారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చింది. నేరుగా ప్రజల్లో ఖాతాల్లో డబ్బులు వేసే సంక్షేమం కాకుండా.. పేద ప్రజలకు లబ్ధి చేకూరేలా పలు పథకాలను రూపొందించింది. ఉద్యోగ కల్పన, నైపుణ్య శిక్షణ, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలను పెంచడం, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమివ్వాలనే థీమ్‌తో కేంద్రప్రభుత్వం బడ్జెట్ తయారుచేసింది. ఈ బడ్జెట్‌పై దేశంలోని రాజకీయ పక్షాలు భిన్నంగా స్పందిస్తున్నాయి. ఎన్డీయే పాలిత రాష్ట్రాలు బడ్జెట్‌పై ప్రశంసలు కురిపిస్తుంటే.. ఇండియా కూటమి పాలిత రాష్ట్రాలు మాత్రం బడ్జెట్‌పై విమర్శలు గుప్పిస్తున్నాయి. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో ఆంధ్రప్రదేశ్‌కు ఏదైనా లాభం కలుగుతుందా.. ఇక్కడి ప్రజలను మెప్పించేందుకే నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్ పేరును ఎక్కువసార్లు పలికారా అనే సందేహం చాలామందిలో నెలకొంది.

### వైసీపీ ఎక్సైజ్ పాలసీపై ఎమ్మెల్యేలు ఎవరెవరు ఏమన్నారంటే?

అమరావతికి..

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15వేల కోట్ల సాయం అందిస్తామని బడ్జెట్‌లో పేర్కొన్నారు. ఈ నిధులను నేరుగా కేంద్రప్రభుత్వం అందిస్తుందా.. లేదా అప్పు రూపంలో రాష్ట్రానికి ఇస్తుందా అనే అనుమానం ఎక్కువమందికి కలుగుతోంది. ఎవరికి వారు దీనిపై విశ్లేషణలు చేస్తున్నారు. వాస్తవానికి కేంద్రప్రభుత్వానికి అన్ని రాష్ట్రాల నుంచి పన్నుల రూపంలో ఆదాయం వస్తుంది. ఈ మొత్తాన్ని అన్ని రాష్ట్రాలకు సమానంగా పంచాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంటుంది. దేశంలో పరిస్థితుల ఆధారంగా మౌలిక వసతుల కల్పనకు ఈ నిధులను ఉపయోగిస్తారు. మరి అమరావతి నిర్మాణానికి కేంద్రప్రభుత్వం 15వేల కోట్లు ఎలా ఇస్తుందనేది పెద్ద ప్రశ్న.. వరల్డ్ బ్యాంక్ లేదా ఇతర ఆర్థిక సంస్థల ద్వారా రాజధాని నిర్మాణం కోసం ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రప్రభుత్వం గ్యారంటీగా ఉండి ఈ ఏడాది 15వేల కోట్ల రూపాయిలను రుణం ఇప్పిస్తుంది. ఈ మొత్తంతో రాజధాని నిర్మాణం జరిగి... అక్కడ పరిశ్రమలు, ఐటీ కంపెనీల ఏర్పాటుతో అభివృద్ధి జరిగి భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ ఆదాయం పెరిగితే రాష్ట్రప్రభుత్వం ఈ రుణాన్ని చెల్లించే అవకాశం ఉంటుంది. లేని పక్షంలో కేంద్రప్రభుత్వమే ఆ రుణం మొత్తాన్ని వివిధ మార్గాల్లో చెల్లిస్తుంది. కేంద్రప్రభుత్వం హామీదారుడిగా ఉండటంతో రాష్ట్రప్రభుత్వంపై నేరుగా రుణ భారం పడే అవకాశం లేదని ఆర్థిక నిపుణులు చెబుతున్న మాట. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణానికి ప్రభుత్వం వద్ద నిధులు లేకపోవడంతో ఏదో ఒక రూపంలో అమరావతి నిర్మాణానికి నిధులు సమకూర్చుకోవడం ద్వారా రాష్ట్రానికి లాభం కలిగే అవకాశం ఉంది. ఈ విషయంలో కేంద్రప్రభుత్వం మెలిక పెట్టింది.. అప్పు మాత్రమే ఇస్తోందని విపక్షాలు చేస్తున్న విమర్శలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి అప్పులు చెల్లించేలా లేకపోవడంతో కేంద్రప్రభుత్వమే దాని బాధ్యత తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఫెడరల్ సిస్టమ్‌లో కేంద్రానికి వచ్చే ఆదాయంలో నేరుగా ఒక రాష్ట్రానికి భారీగా నిధులు ఇచ్చే అవకాశం లేకపోవడంతో వివిధ ఆర్థిక సంస్థల ద్వారా కేంద్రం రాష్ట్రానికి సహాయం చేస్తుందని చెప్పుకోవచ్చు.

### వైసీపీ ఎక్సైజ్ పాలసీపై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ఆగ్రహం..

పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించడంతో దానిని పూర్తిచేసే బాధ్యత కేంద్రప్రభుత్వంపై ఉంటుంది. దీంతో ప్రాజెక్టుకు ఎంత మొత్తంలో నిధులు ఇస్తామనేది బడ్జెట్‌లో పేర్కొనకపోయినా.. ప్రాజెక్టుకు అయ్యే పూర్తి వ్యయాన్ని కేంద్రప్రభుత్వమే భరిస్తుందనే విషయాన్ని కేంద్ర ఆర్థికమంత్రి బడ్జెట్‌లో స్పష్టం చేశారు. విశాఖపట్టణం-చెన్నై పారిశ్రామిక కారిడర్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని బడ్జెట్‌లో చెప్పారు. దేశ వ్యాప్తంగా పలు పారిశ్రామిక కారిడర్‌లను కేంద్రం అభివృద్ధి చేస్తోంది. పరిశ్రమల ఏర్పాటుతో దేశానికి సైతం పన్నుల రూపంలో ఆదాయం వచ్చే అవకాశం ఉండటంతో ఇండస్ట్రీయల్ కారిడర్ డెవలప్‌మెంట్‌కు కేంద్రం నిధులు ఇవ్వనుంది. వెనుకబడిన జిల్లాలకు నిధులు ఏపీ విభజన చట్టంలో ఉండటంతో అదే విషయాన్ని కేంద్రమంత్రి చెప్పారు. ఇప్పటికే దేశంలో వెనుకబడిన రాష్ట్రాలు, జిల్లాల అభివృద్ధిపై కేంద్రప్రభుత్వం దృష్టిపెట్టింది. దీనిలో భాగంగా ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలతో పాటు ప్రకాశం జిల్లాకు నిధులు ఇవ్వనుంది. కేంద్రప్రభుత్వం బడ్జెట్ పొందుపర్చిన విధంగా ఆంధ్రపదేశ్‌కు నిధులు సమకూరిస్తే తప్పకుండా రాష్ట్రప్రభుత్వంపై కొంత ఆర్థిక భారం తగ్గడంతో పాటు.. వేగంగా రాష్ట్రం అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది.

# సీఎం మమత వ్యాఖ్యలపై స్పందించిన బంగ్లాదేశ్



ఢాకా/కోల్‌కతా, జులై 24: బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్ల సంస్కరణల కోసం హింస చెలరేగింది. ఈ నేపథ్యంలో ఆ దేశంలోని హింసతో బాధితులుగా మారిన వారికి కోల్‌కతాలో ఆశ్రయం కల్పిస్తామంటూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇటీవల ప్రకటించారు. ఆమె ప్రకటనపై బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి హసన్ మహ్మూద్ అభ్యంతరం వ్యక్తం చేశారు. సీఎం మమతా బెనర్జీ చేసిన ప్రకటన తాలుక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

'అయ్యేదుంటే సీఎం కావచ్చు'

ఈ వీడియోను వీక్షించిన అనంతరం బంగ్లాదేశ్ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి హసన్ మహ్మూద్ స్పందించారు. మమతా బెనర్జీ అంటే తమకు గౌరవముందన్నారు. పరస్పర అవగాహనతో.. ఆసక్తితో.. తాము సంబంధాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. అయితే మమతా బెనర్జీ చేసిన ఈ ప్రకటన.. గందరగోళం సృష్టించే విధంగా ఉండడమే కాకుండా.. ప్రజలను సైతం గందరగోళంలో పడేసే విధంగా ఉందని చెప్పారు. ఆ క్రమంలో ఆమె ప్రకటనపై భారత ప్రభుత్వానికి నోట్ పంపినట్లు బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి వివరించారు.

రాష్ట్రంలో మెరుగు పడ్డ శాంతి భద్రతలు

ఇక మమతా బెనర్జీ వ్యాఖ్యలపై బీజేపీ నేత అమిత్ మాలవ్య సైతం ఎక్స్ వేదికగా మరోసారి స్పందించారు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ పశ్చిమ బెంగాల్‌కే కాదు.. ప్రస్తుతం భారతదేశానికే సైతం ఇబ్బందికరంగా మారారని వ్యాఖ్యానించారు.

రైతుల కోసం పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల వినూత్న నిరసన

జులై 21వ తేదీన కోల్‌కతా మహానగరంలో అమరవీరుల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీలో పాల్గొన్న సీఎం మమతా బెనర్జీ.. బంగ్లాదేశ్ బాధితులకు కోల్‌కతాలో ఆశ్రయం కల్పిస్తామని ప్రకటించారు. ఈ ప్రకటనపై బీజేపీ నేత అమిత్ మాలవ్య నాడే స్పందించారు. పొరుగు దేశం బంగ్లాదేశ్ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోకూడదంటూ మమత ప్రభుత్వానికి స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తుందన్నారు. అయితే త్వరలో ఝూర?ండ్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయని.. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి గెలుపు కోసం మమతా ఈ తరహా వ్యాఖ్యలు చేశారంటూ అమిత్ మాలవ్య ఘాటుగా స్పందించిన సంగతి తెలిసిందే.

అధికారులపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫైర్

ఇంకోవైపు.. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లు సంస్కరించాలంటూ దేశవ్యాప్తంగా విద్యార్థులు ఆందోళనలు, నిరసనలు చేపట్టారు. వారికి ప్రజల మద్దతు సైతం తోడు అయింది. దీంతో దేశవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనలు హింసకు దారి తీశాయి. దాంతో ప్రభుత్వం దేశవ్యాప్తంగా కర్ఫ్యూ విధించినా.. పరిస్థితి మాత్రం అదుపులోకి రాలేదు. అలాంటి వేళ.. విద్యార్థి సంఘాల నాయకులతో చర్చలకు ప్రభుత్వం సిద్ధమైన విషయం విధితమే.

# మహిళా సర్పంచ్‌ను వేధించిన ఘటనపై విచారణకు పవన్ ఆదేశం..

(మొదటి పేజి తరువాయి..)



కేంద్ర బడ్జెట్ 2024-25 కు సవరణలు చేసి తెలంగాణకు న్యాయం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ శాసనసభ బుధవారం తీర్మానం చేసింది. ఈ తీర్మానానికి ముందుగా చర్చ జరిగింది. ఈ చర్చ తర్వాత సీఎం రేవంత్ రెడ్డి తీర్మానం ప్రవేశ పెట్టారు. ఈ తీర్మానానికి అసెంబ్లీలోని అన్ని పార్టీల సభ్యులు మద్దతు ప్రకటించారు.తెలంగాణ పట్ల కేంద్రం తీరుపై నిరసన వ్యక్తం చేసింది. బడ్జెట్ లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై నీతి అయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్టుగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణకు కేంద్ర బడ్జెట్ లో నిధులు కేటాయించలేదని రాష్ట్రంపై కేంద్రం వివక్ష చూపిందని బీఆర్ఎస్, కాంగ్రెస్ ఆరోపించాయి.

వైఎస్ఆర్‌సీపీ నాయకులపై దాడులను నిరసిస్తూ ఢిల్లీలో జగన్ ధర్నా

ఆంధ్రప్రదేశ్ లో ఎన్ డీ ఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని ఆరోపిస్తూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బుధవారం ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా చేశారు. ఈ ధర్నాకు పలు పార్టీలు సంఘీభావం తెలిపాయి. అధికార మార్పిడి జరిగిన తర్వాత 35 రాజకీయ హత్యలు జరిగాయని ఆయన ఆరోపించారు. వెయ్యికి పైగా అక్రమ కేసులు బనాయించారన్నారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లుకు ఏపీ శాసనసభ ఆమోదం

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లుకు ఏపీ అసెంబ్లీ బుధవారం ఆమోదం తెలిపింది. జగన్ సీఎంగా ఉన్న సమయంలో ఈ చట్టం తెచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ చట్టాన్ని రద్దు చేస్తామని టీడీపీ, జనసేన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత చంద్రబాబు ఈ చట్టాన్ని రద్దు చేసే ఫైలుపై సంతకం చేశారు. ఇవాళ ఈ బిల్లును రద్దుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. మరో వైపు హెల్త్ యూనివర్శిటీకి ఉన్న వైఎస్ఆర్ పేరును ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీగా మారుస్తూ ఏపీ అసెంబ్లీ తీర్మానం చేసింది.

### సింగరేణిని ప్రైవేటీకరించం: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. లోక్ సభ ప్రశ్నోత్తరాల్లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సమాధానమిచ్చారు. దేశంలో ఏ బొగ్గు గనిని ప్రైవేటీకరించే ఆలోచన ప్రభుత్వానికి లేదన్నారు.

నీట్ ను వ్యతిరేకిస్తూ బెంగాల్ అసెంబ్లీ తీర్మానం

వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించే నీట్ ప్రవేశ పరీక్షను వ్యతిరేకిస్తూ పశ్చిమబెంగాల్ అసెంబ్లీ తీర్మానం చేసింది. నీట్ ప్రవేశ పరీక్షను వ్యతిరేకిస్తూ తీర్మానం చేసిన తొలి రాష్ట్రం తమిళనాడు. నీట్ ప్రవేశ పరీక్షను రద్దు చేసి గతంలో మాదిరిగానే వైద్య విద్య ఆడ్మిషన్లు నిర్వహించాలనే డిమాండ్లు తెరమీదికి వచ్చాయి. ఈ ఏడాది నిర్వహించిన నీట్ యూజీ - 2024 ప్రవేశ పరీక్ష ప్రశ్నాపత్రం లీకైంది. ఈ పరీక్షను రద్దు చేయాలని కొందరు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్లను విచారించిన ఉన్నత న్యాయస్థానం మాత్రం మళ్లీ పరీక్ష నిర్వహించాల్సిన అవసరం లేదని ఉన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది.

మద్యం అక్రమాలపై సీఐడీతో విచారణ: చంద్రబాబు

ఎక్సైజ్ శాఖపై ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు బుధవారం ఏపీ అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేశారు. నేరస్తులు రాజకీయాల్లో ఉంటే రాజకీయాలు నేరమయమౌతాయని ఆయన చెప్పారు. ఎక్సైజ్ శాఖను ప్రక్షాళన చేస్తామని సీఎం ప్రకటించారు. సరైన పాలసీలు తెస్తామన్నారు. జగన్ ప్రభుత్వంలో మద్యం అక్రమాలపై సీఐడీతో విచారణ జరిపిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## జర్నలిస్టులు గళం విప్పాలి.. ఢిల్లీ ధర్నాలో జగన్

(మొదటి పేజి తరువాయి..)



ధర్నా ముగిసింది. రాష్ట్రంలోని పరిస్థితులపై జంతర్ మంతర్ వద్ద ఫోటో, వీడియో ఎగ్జిబిషన్‌ను కూడా ఏర్పాటు చేశారు. జగన్‌తో ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ధర్నాలో పాల్గొన్నారు. వైసీపీ ఆందోళనకు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ మద్దతు తెలిపారు. అక్కడ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అలాగే శివసేన (ఉద్ధవ్ థాకరే గ్రూప్) ఎంపీ సంజయ్ రౌత్ కూడా వైసీపీ ధర్నాకు మద్దతు పలికారు.ఈ సందర్భంగా ఢిల్లీలో వైసీపీ ఆందోళనకు హాజరైన ప్రతి ఒక్కరికి జగన్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే హాజరుకాకపోయినా మద్దతు తెలిపిన వాళ్లందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. జంతర్ మంతర్‌లో జరుగుతున్న వైసీపీ ఆందోళనకు ఇక్కడికి వచ్చి మద్దతు తెలపడమే కాకుండా రాష్ట్రంలో జరుగుతున్న వాస్తవాలను చూసి సంఘీభావం తెలిపిన పార్టీల నేతలకు కృతజ్ఞతలు అని చెప్పారు. ధర్నాలో భాగంగా ఏపీ సర్కార్‌పై జగన్ విరుచుకుపడ్డారు. ఏపీలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాదాపు 30 వరకు హత్యలు జరిగాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న హేయమైన పనులపై జర్నలిస్టులు ఇకనైనా గళం విప్పాలని వైసీపీ అధినేత జగన్ పేర్కొన్నారు.కాగా.. గత రాత్రే ఢిల్లీకి చేరుకున్న జగన్.. జంతర్‌మంతర్ వద్ద జరిగిన ధర్నాలో పాల్గొన్నారు. అలాగే మరో మూడు రోజుల పాటు ఢిల్లీలోనే వైసీపీ అధినేత ఉండనున్నారు. ఇప్పటికే రాష్ట్రపతి, ప్రధానమంత్రి, పలువురు కేంద్రమంత్రుల అపాయింట్‌మెంట్‌లను జగన్ కోరారినట్లు తెలుస్తోంది. వీరిని కలిసి రాష్ట్రంలో జరుగుతున్న హింసాత్మక ఘటనలను కేంద్ర పెద్దలకు వివరించాలని జగన్ భావిస్తున్నట్లు సమాచారం.

## నడుములోతు నీళ్లలో వెళ్లి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వైఎస్ షర్మిల..

(మొదటి పేజి తరువాయి..)



పలు ప్రాంతాల్లో పంట పొలాలు నీట మునిగాయి. ఈ క్రమంలో ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి రూరల్ మండలంలోని నందమూర్ గ్రామంలో పర్యటించారు. గ్రామంలో నీట మునిగిన పంటపొలాలను చూసి ఆవేదన వ్యక్తంచేశారు. నడుము లోతు నీళ్లలో పొలాల్లోకి వెళ్లి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో పరిస్థితి కేంద్రానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మోదీ సర్కారు తీరు చూస్తుంటే వాళ్లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో భాగం అన్న ఆలోచన లేనట్టుగా అనిపిస్తోందని విమర్శించారు. బీహార్, అసోం, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలకు వరదల నియంత్రణ, పునరావాసం పేరుతో బడ్జెట్‌లో అదనపు నిధులు కేటాయించారని, ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు మొండిచేయి చూపారని ప్రశ్నించారు.

## మైదాన ప్రాంతనాయకుల జెండాలు మొయ్యడానికిపోటీ పొడుతున్నా నాయకులుమన ప్రాంత అభివృద్ధికోసం ఎందుకుపోటీ పడటంలేదు.... డాక్టర్ జాడి రామరాజు నేత...



ఏటూరునాగారం **జూలై 24 జనం రిపోర్టర్ :** ఏటూరునాగారం మండల కేంద్రం లో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిసాన్ మోర్చా ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డాక్టర్ జాడి రామరాజు నేత మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కోసం నాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు పరిపాలన వికెంద్రికరణ కొసం ములుగు జిల్లా ఏర్పాటు చేసి ఏజెన్సీ ప్రాంతల అభివృద్ధి కోసం ఏటూరునాగారం ఐటీడీఏ నుండి జిల్లా కలెక్టర్ పరిపాలన చెయ్యాలని అంటే మైదానప్రాంత నాయకులైన తెరాస మాజీ మంత్రి జిల్లా పరిషత్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాటి ఎమ్మెల్యే నేటి మంత్రి స్థానిక మండలమైన ములుగు వాళ్ళే ఉన్నంతమైన పదవులు లో ఉన్నారు కాబట్టే ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి అడ్డుకట్ట వెయ్యడం కొసం పార్టీలకు అతీథాంగా అందరు ఏకమై ములుగు ఆర్ డి ఓ కార్యాలయం దగ్గర జిల్లా ఆవిర్భావ దినోత్సవం జరిపించి ములుగు నుండి పరిపాలన చేస్తుంటే ఏజెన్సీ ప్రాంత నాయకులుగా చెలామణి అవుతున్నా కాంగ్రెస్ తెరాస నాయకులుఏజెన్సీ ప్రాంతల అభివృద్ధికి అడ్డుకుంటున్నా నాయకుల జెండాలు మోస్తూ జేజేలు కొడుతూ పూలమాలువేస్తూ పాలాభి శేఖలు చేస్తూ మైదాన ప్రాంత నాయకుల దగ్గర పరపతి పెంచుకోవడం కోసం వాళ్ళ పోటీ పడుతున్నారు కానీ ఈ ప్రాంత అభివృద్ధి గురించి పోటీ పడక పోవడం బాధాకరంఅన్నారు ఇప్పటికైనా మన ప్రాంత ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలు మేధావులు యువకులు పత్రిక మిత్రులు అర్థం చేసుకోండి మన ప్రాంత అభివృద్ధి కొసంపార్టీలకు అతీతంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం అన్ని మండలాలప్రజలకు అందుబాటులో ఉంటే మాత్రమేఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలు నివసించే ఏజెన్సీ ప్రాంతాలు అభివృద్ధి అవుతాయాన్ని అన్నారు అదేవిదంగా మంగపేట గోవిందరావు పేట మంగపేట తడ్వాయి వాజేడు వెంకటాపురం కన్నాయిగూడెం మండలాల ప్రజలా అభిప్రాయ సేకరణ చేసిన తర్వాత జిల్లా పరిపాలన కార్యాలయం నిర్మాణం చేస్తే బాగుండేది కానీ మైదానప్రాంత నాయకుల మెప్పుకోసం పోటీ పడుతున్నారు కానీ మన ప్రాభివృద్ధి కొసం మాట్లాడడానికి భయపడుతున్నారు కాబట్టి ఈ రోజు నాటి ఎమ్మెల్యే నేటి మంత్రి ఆదేశాల మేరకు ఏజెన్సీ ప్రాంతాలప్రజలకు 135 కిలో మీటర్ల దూరం లో కలెక్టర్ భవనం నిర్మాణం చేసుకొని పరిపాలన చెయ్యడం అంటేనే ఆదివాసీ దళిత బహుజన బహుజన వర్గాల ప్రజలను మోస చేసినట్టే అని అన్నారు

## 12 డివిజన్లో అన్ని సమస్యలే పట్టించుకోని ప్రభుత్వ యంత్రంగం- గోకె వెంకటేష్



వరంగల్ **జూలై 24 జనం రిపోర్టర్ :** వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 12 వ డివిజన్ ప్రజలు అనునిత్యం ఇబ్బంది పడుతున్న సమస్యలపై ప్రభుత్వ పని తీరు పై అసహనం వ్యక్తం చేసిన గోకె వెంకటేష్ డివిజన్లో ముఖ్యంగా కుక్కలు బెడతా,వీధి దీపాలు వెలుగకపోవడం,శానిటైజేషన్ లేకపోవడం వర్షాకాల సీజన్ లో తీసుకోవాల్సిన చర్యలు మున్సిపల్ అధికారులు తీసుకోకపోవడం వల్ల ప్రజలు మలేరియా డెంగు వ్యాధులు భారీ పడడం జరుగుతుంది పలుమార్లు ఉన్నత అధికారులకు విన్నపించుకున్న ఫలితం లేదు ఇప్పటికైనా తక్షణమే వివిధ శాఖ అధికారులు స్పందించి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని, ప్రజా సమస్యల పై దృష్టి సారించాలని బీజేపీ నాయకుడు గోకె వెంకటేష్ కోరారు

## విద్యార్ధులకు భోజనం ప్లేట్లు అందుచేత..



కర్లపాలెం **జూలై 24 జనం రిపోర్టర్ :** చింతాయపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ బాపట్ల వారి ఆధ్వర్యంలో ఎంఈఓ చేతుల మీదగా స్టీలు ప్లేటు పంపిణీ చేశారు. ఈ సందర్భముగా మండల విద్యాశాఖ అధికారి 2 విజయశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు చేయూతనివ్వడం అభినందనీయం అన్నారు. చింతియపాలెం గ్రామస్థులు యూనియన్ సభ్యులు ఆదిశేషు తాను ఈపాఠశాలలో చదువు కున్నానని మీరు కూడా బాగా చదివి మంచి భవిష్యత్తు పొందాలని అన్నారు. కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ యూనియన్ సభ్యులు రామారావు, ఆదినారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఉషాకిరణ్, నాగమురళి, తిరుపతమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు

### -పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్.



జూలపల్లి, **జూలై 24 జనం రిపోర్టర్ :**పెద్దపల్లి నియోజకవర్గం, జూలపల్లి మండల కేంద్రంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా జూలపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి బాణసంచా పేల్చి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడుతూ కేటి రామన్న భారతదేశమే గర్వించదగ్గ విధంగా ఐటీ రంగాన్ని అభివృద్ధి దశలో పరుగులు పెట్టించిన నాయకుడు, యువతకు ఆదర్శప్రాయంగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి నేటి యువతకు దిక్సూచిగా నిలిచి, అంచెలంచలుగా ఎదిగిన మన కేటీ రామన్న వెంటే మేమందరం ఉండి, కలిసికట్టుగా పని చేస్తామని, బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడిన మన కేటీ రామన్న ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండి, జూలపల్లి రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో మరియు పెద్దాపూర్ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో గొప్ప స్థాయికి వెళ్లాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ లాల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాతకుల అనిల్, మాజీ ఎంపిటీసీ తమ్మడవేణి మల్లేశం, గ్రామశాఖ అధ్యక్షులు పొలగాని సతీష్, పూరెళ్ళ గంగయ్య, కొత్త శ్రీధర్, నాయకులు ఏండి షాబోద్దిన్, కనుకన్న, బండి రాజిరెడ్డి, మద్దపెల్లి శ్రీనివాస్, మల్లెత్తుల నర్సయ్య, ఏండి అంకూస్, బానాల కొమురయ్య, అమరగాని శ్రీను, మేర శ్రీను, ఏండి తాజ్, రమేష్, ఖమ్మం సతీష్, అసిఫ్, ఉపేందర్, చుక్క స్వామి, అసద్, అబ్బు, ఫయాజ్, అజ్జు, రాయల్ రమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల సమస్యలు ఎప్పుడు తీరును..!!

## గ్రామాలలో ఎక్కడి మురుగు అక్కడే కుప్పలు కుప్పలుగా నిలిచాయి..!!



వికారాబాద్ **జూలై 24 జనం రిపోర్టర్ :** జిల్లాలోని గ్రామ పంచాయతీలలో అష్ట కష్టాలు గ్రామ పంచాయతీలు రోజురోజుకు పెరుగు తున్నాయి. గ్రామపంచాయతీల అకౌంట్లో కనీస నిధుల లేక అనేక సమస్యలు తలెత్తుతున్నాయి పెద్ద గ్రామ పంచాయతీలలో ఎక్కువ మొత్తంలో టాక్స్ డబ్బులు వస్తుండడంతో కొంతవరకు పనిచేస్తున్న టువంటి చిన్నగ్రామ పంచాయతీలలో పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి .టాక్స్ రాక వచ్చిన టాక్స్ డబ్బులు దేనికి సరిపోక గ్రామములో పనిచేస్తున్న సెక్రటరీలు తమ సొంత డబ్బులు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉంది దీంతో రాష్ట్ర ప్రభుత్వం మా కష్టాలను గుర్తించి వెంటనే గ్రామ పంచాయతీలు అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని సెక్రటరీ లు కోరుతున్నారు.

### నిధులు లేక పారిశుద్ధం పనుల్లో ఇబ్బందులు

గత ఫిబ్రవరి నెల నుంచి సర్పంచి పదవి కాలం అయిపోవడం 15వ ఆర్థిక సంఘాల నిధులు. ఆగిపోయాయి. గత కేసిఆర్ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు సైతం 9 నుంచి 10 నెలల డబ్బులు పెండింగ్లో ఉండటం కారణంగా నేడు గ్రామ పంచాయతీల పరిస్థితి అత్యంత అద్వానంగా మారింది. గ్రామ పంచాయతీలకు కనీస నిధులు లేక గ్రామాల్లో చివరి పారిశుధ్య పనులు చేయించడానికి కూడా డబ్బులు లేని పరిస్థితి. నిధుల కొరతతో సరైన రోడ్లు మోరీలు లేక గ్రామాల ఎక్కడి మురుగు అక్కడే ఉండడంతో వర్షాకాలంలో కారణంగా సీజన్లో వ్యాధులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.చెత్త డాక్టర్లు డీజిల్ పోయాలన్నా ఏదైనా రిపేర్ వచ్చినా కార్యదర్శి జేబులో నుండి పెట్టాల్సి వస్తుంది కొన్ని గ్రామ పంచాయతీల కరెంటు బిల్లులు దాదాపు 40 వేల నుంచి ఒక లక్ష వరకు అంతా కంటే ఎక్కువ పెండింగ్లో ఉన్నాయి.అంటే పంచాయతీల పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుంది. చివరికి పల్లె ప్రకృతి వనంలో మొక్కలు నీళ్ళు పోయాలన్న జిపి లో నిధులు లేవు చెత్త డంపింగ్ యాడలు నిర్వహణ లేదు. మొన్నటి వరకు పారిశుద్ధ్య కార్మికులకు కూడా జీతాలు లేక పనులకు కొన్ని రోజులుగా దూరంగా ఉండటం గా ఈమధ్య మూడు నెలల జీతాలు వేయడంతో కొంత ఉపశమనం అయింది అలాగే పంచాయతీలకు వచ్చే నిధులు కూడా వేస్తే బాగుంటుందని కార్యదర్శులు కోరుకుంటున్నారు.

### సీజనల్ వ్యాధుల బారిన పడుతున్న ప్రజలు.!!

గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో గ్రామాల్లో పారిశుద్యం సరిగ్గా లేక సీజనల్ వ్యాధులు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గ్రామాల్లో సరైన రోడ్లు సైడ్ డ్రిన్ లేక రోడ్డు మీదనే మురుగునీరు పారవేయడం ఉన్న మోరీలు క్లీన్ చేయకపోవడం తో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని గత కేసిఆర్ ప్రభుత్వం ప్రారంభంలో అభివృద్ధి పారిశుద్ధ్య విషయంలో గ్రామాలు పోటీపడి ముందుకు వెళ్లాయి ప్రతి గ్రామ పంచాయతీ సొంతంగా ఒక ట్రాక్టర్ ని మంచి నీటి ట్యాంకర్ పల్లె ప్రకృతి వనం చెత్త డంపింగ్ యార్డ్ స్మశాన వాటితో పాటు పారిశుద్ధ కార్యక్రమం ఏర్పాటు చేసి గ్రామంలో ఎక్కడ కూడా చెత్త అనేది లేకుండా గ్రామాన్ని పారిశుభ్రంగా ఉంచారు. గ్రామలా అభివృద్ధి కోసం. పంచాయతీ అకౌంట్లోనే డైరెక్టా డబ్బులు వేసి గ్రామాల అభివృద్ధిలో దూకుడు పెంచారు. ప్రారంభంలో బాగానే ఉన్నా మెల్లిమెల్లిగా రాష్ట్ర ప్రభుత్వం నుండి జీపీలకు వచ్చే నిధులు ఆపుతో కేవలం కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను మాత్రమే జిపి లలో వేస్తూ వచ్చారు దీంతో గత 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు నుండి గ్రామ పంచాయతీల అభివృద్ధికి వచ్చే నిధులు ఆగిపోవడంతో గ్రామాల అభివృద్ధి కుట్టు పడుతూ వస్తుంది. కొత్తగా వచ్చిన ప్రభుత్వం వచ్చాక నిధులు కొరత మరింత పెరగడం కేంద్రం నుండి వచ్చిన నిధులు కూడా ఆగిపోవడంతో పంచాయతీల అభివృద్ధి ఆగిపోయింది. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రం ప్రభుత్వం స్పందించి వెంటనే సర్పంచ్ల ఎన్నికల నిర్వహించాలని గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేసే సమస్యలు పరిశీలించాలని పంచాయతీ కార్యదర్శులు జిల్లా ప్రజలు కోరుతున్నారు..

త్వరలోనే పంచాయతీలకు నిధులు రానున్నాయి డిపిఓ జయసుధ..!!

నిధుల కొరతతో గ్రామం పంచాయతీల అభివృద్ధి శానిటేషన్ ఇబ్బందులు వస్తున్న విషయం పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క). దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. త్వరలోనే ఈ సమస్యను పరిష్కరించి నిదులను విడుదల చేసి పంచాయతీలో అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తామని మంత్రి అనసూయ హామీ ఇచ్చారు. అలాగే సమస్యలను జిల్లా కలెక్టర్ సతీష్ జైన్ దృష్టికి కూడా తీసుకెళ్లమని జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి జయసుధ వెల్లడించారు.

## రాచన్నగూడెం లో కూటమి ఆధ్వర్యంలో డ్రైనేజీ క్లీనింగ్ రోడ్డు మరమ్మత్తులు



జీలుగుమిల్లి **జూలై 24 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం రాచన్న గూడెం గ్రామంలో ప్రధాన రహదారి గవర్నమెంట్ హాస్పిటల్ ప్రక్కన జెసిబి తో డ్రైనేజీ క్లీనింగ్ పనులు ప్రారంభించారు వర్షాకాలం కారణంగా తగు చర్యలు తీసుకుంటున్నారు గ్రామం మొత్తం ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రోడ్లు మొత్తం బాగా పాడైపోవడం వల్ల కూటమి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు రోడ్లు డ్రైనేజీ పూడికతీతలు మంచినీటి సమస్య వాటర్ పైపులు కేజీలు సమస్యలు పరిష్కరించారు కార్యక్రమంలో జనసేన గ్రామ ప్రెసిడెంట్, బోడపాటి వెంకటేశ్వరావు, వైస్ ప్రెసిడెంట్, కొప్పుల కార్తీక్, గ్రామ సెక్రెటరీ గొడుగుల కిరణ్, జనసేన మండల ప్రధాన కార్యదర్శి, వీరంకి, వెంకటేశ్వరావు ,చైతన్య, మహి, టిడిపి గ్రామ ప్రెసిడెంట్, శివాజీ, ఎంపీటీసీ, పూసం ఉదయ్ కుమార్, మండల తెలుగు యువత అధ్యక్షులు తోట పండు, మండల పార్టీ సెక్రటరీ, వనమా వెంకటేశ్వరరావు, చిక్కాల రామకృష్ణ, ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## వరి సాగు రైతులకు తెగుళ్లపై అవగాహన



పొన్నూరు **జూలై 24 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పొన్నూరు మండలంలో మునిపల్లి , నందూరు గ్రామాలలో గుంటూరు జిల్లా ˇయాగ్నస్టిక్ టీమ్ వరి పొలాలను బుధవారం సందర్శించారు. బీసీఎల్ ఏడిఏ ఐ. సునీత వరి పైరు 25 రోజుల నుండి 30 రోజులు సమయంలో సూడోమోనాస్ ఫ్లోరిసెన్స్ అనే జీవ శిలీంద్ర నాశిని మందును ఒకసారి పిచికారి చేసినట్లయితే అన్ని రకాల తెగుళ్ల నుండి పైరుని కాపాడుతుందని తెలియజేశారు. డాట్ సెంటర్ లాం ఫారం కోఆర్డినేటర్ డాక్టర్ ఎం నగేష్ వరి పైరు లో జీవన ఎరువులైన అజోస్పైరిలం, పి.ఎస్.పి , కె.ఆర్.బి లను ఒక్కొక్క దానిని అర లీటర్ చొప్పున



తీసుకొని 200 లీటర్ల నీళ్లలో కలిపి ఒక ఎకరం పొలం తడిచేటట్లుగా పిచికారి చేయాలని సూచించారు. దీని వల్ల ఎరువుల వాడకంలో 25% తగ్గించుకోవచ్చని తెలిపారు.వెద పద్ధతిలో నాటిన వరిలో కలుపు యాజమాన్యం చాలా సమర్థవంతంగా నిర్వహించాలని డాట్ సెంటర్ సైంటిస్టులు డాక్టర్ ఎన్ వెంకటలక్ష్మి , డాక్టర్ ఎం వెంకట రాములు తెలియజేశారు. వరిలో పొటాష్ వాడకం వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పొన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి. రామకోటేశ్వరి, మండల వ్యవసాయ అధికారి దేగల వెంకట్రామయ్య, వి ఏ ఎల్ లు ఏ అరుణ, బి లక్ష్మీ తులసి, రైతులు పాల్గొన్నారు.

## భాధ్యతలు స్వీకరించిన మార్కెట్ కమిటీ పాలకవర్గం



చొప్పదండి, **జూలై 24 జనం రిపోర్టర్ :** నూతనంగా నియమకమైన చొప్పదండి జువ్వాడి చొక్కారావు వ్యవసాయ మార్కెట్ యొక్క పాలకవర్గ సభ్యులు బుధవారం రోజున మార్కెటింగ్ అధికారుల ఆధ్వర్యంలో మార్కెట్ కార్యాలయం నందు భాధ్యతలు స్వీకరించడం జరిగింది.చైర్మన్ గా కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్ గా మునిగాల రాజేందర్ , సభ్యులుగా చుప్ప శ్రీనివాస్, జక్కుల అనిల్ కుమార్, పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, గోస్కుల కొమురెల్లి, ఎల్లాల ఆదిరెడ్డి, కొత్తపల్లి నవీన్, పత్తిపాక నరేష్, జాతరగొండ ఓదయ్య , చిలుక సంజీవ్ లతో పాటు అడ్తిదారుల కోటాలో నుండి యాంసాని సాంబమూర్తి, పట్టూరి కిషన్ బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు వెల్మ మల్లారెడ్డి కమిటీ సభ్యులుగా హాజరయ్యారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య, మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి, నాయకులు ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్, మునిగాల చందు, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, గుర్రం రాజేందర్ రెడ్డి, పెద్ది రాజేందర్, కనుమల్ల రాజశేఖర్, మణిశంకర్ రెడ్డి, గుండేటి విజయ్, తాండ్ర వేణుగోపాల్, విద్యాసాగర్, బత్తిని తిరుపతి, వడ్లూరి శ్యామ్, బండారి ఆంజనేయులు , జక్కుల జనార్దన్, ఇరుకుల్ల సంతోష్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం



రాజవొమ్మంగి, **జూలై 24 జనం రిపోర్టర్ :**అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలోని కిర్రాబు గ్రామానికి చెందిన కాకర వరప్రసాద్ రెడ్డి (9) ఊపిరితిత్తులు వ్యాధితో బాధపడుతున్న సంగతి తెలియగానే ఎమ్మెల్యే శిరీషా దేవి ఆమె భర్త విజయభాస్కర్ లు వారి సన్నిహితులైన లోసుల రాజు బాబు, బొర్రా నాగేంద్ర ద్వారా బాలుడు వైద్య ఖర్చులు నిమిత్తం పదివేల రూపాయలు బాలుడు వైద్య చికిత్సలు పొందుతున్న రాజమండ్రి జిఎస్ఎల్ ఆసుపత్రిలో వరప్రసాద్ రెడ్డి తల్లిదండ్రులకు అందజేశారు మండలంలో సోషల్ మీడియా ద్వారా బాలుడు విషయం తెలుసుకున్న పలువురు బాలుడిని ఆర్థిక సాయం అందచేడం జరుగుతుందని లోసుల రాజు బాబు తెలిపారు అలాగే ఐ పోలవరం కాలువలో చేపలు వేటకు వెళ్ళి కొట్టుకుపోయి మృతి చెందిన వెలమలకోట గ్రామానికి చెందిన సారపు వెంకన్న దొర కుటుంబ సభ్యులకు సలాది బాపిరాజు,మోహన్, వెంకటరమణ,ఎస్ వెంకన్న ల ద్వారా పదివేల రూపాయలు ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే దంపతులు అందజేశారు ఇలా ఎమ్మెల్యే శిరీషా దేవి దంపతులు నియోజకవర్గంలో ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా వారికి తోచిన సహాయం అందజేస్తూ పలువురు మన్ననలు పొందుతూ నియోజకవర్గంలో ప్రజల పట్ల వారికున్న ఔన్నత్యాన్ని చాటుతున్నారు

## అమీనాబాద్ లో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం 86 మందికి వైద్య సేవలు



రాజవొమ్మంగి, **జూలై 24 జనం రిపోర్టర్ :** అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అమీనా బాద్ లో బుధవారం డాక్టర్ నాగార్జున ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ హెల్త్ వైద్య శిబిరం నిర్వహించారు ఈ హెల్త్ శిబిరంలో 86 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు వర్షాలు కారణంగా గ్రామస్తులకు సీజనల్ వ్యాధులు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు గోరువెచ్చని నీటిని త్రాగాలని,దోమల బారిన పడకుండా దోమల తెరలు వాడాలని ఇలా పలు అంశాలపై అవగాహన కల్పించారు ఈకార్యక్రమంలో డాక్టర్ నాగార్జున,ఎం ఎల్ హెచ్ పి కుమారి,హెచ్ వి చిన్నాయమ్మ,104 డిఇఓ శ్రీనివాస్,పైలేట్ కనకరాజు, ఏఎన్ఎం మల్లేశ్వరి, ఆశాలు,తదితరులు పాల్గొన్నారు

## ఏ.పీ. దివ్యాంగుల సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ని కలిసిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి నాయకులు



పొదిలి **జూలై 24 జనం రిపోర్టర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ టి. రవీంద్ర గారిని కలిసి నెంబర్. 43 ను అమలుపరిచే విధంగా అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని కోరిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా గారు...

### వివరాలలోకి వెళితే...

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దివ్యాంగుల అభివృద్ధికి మరియు సంక్షేమానికి పెద్ద పీట వేయాలని జీ.వో. ఎం.ఎస్. నెంబర్ 43 విడుదల చేసింది. దానిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలో జరగబోయే మద్యం షాపుల టెండర్లను పిలవబోతున్నారని వాటిలో భాగంగా దివ్యాంగులకు కూడా ఫైవ్ పర్సెంట్ అమలుపరిచే విధంగా ఆదేశాలు ఇవ్వాలని మరియు రాష్ట్రంలోని అన్ని లిజిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వ ఉత్తర్వులను అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరటం జరిగింది. స్పందించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గారు కచ్చితంగా ఇది అమలు చేసే విధంగా డైరెక్టర్ గారితో చర్చించి చర్యలు తీసుకుంటామని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బాణావత్ వెంకటేశ్వరరావు, గుంటూరు మరియు పల్నాడు జిల్లాల అధ్యక్షులు ధూపాటి, రమణయ్య బత్తుల సాయికుమార్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు

# మున్సిపల్ రెగ్యులర్ కార్మికులతో పాటు పారిశుద్ధ్య విభాగంలో పని చేస్తున్న ఔట్ సోర్స్ కార్మికులందరికీ కూడా రక్షణ పరికరాలు అందజేయాలి...

-రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ....

-నగర మేయర్ బంగి అనిల్ కుమార్,కమిషనర్ శ్రీకాంత్...



రామగుండం **జూలై 24 జనం రిపోర్టర్ :** రక్షణపరంగా తగు జాగ్రత్తలు తీసుకుంటూ పారిశుద్ధ్య సిబ్బంది విధులు నిర్వర్తించాలని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ సూచించారు. బుధవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తో కలసి పారిశుద్ధ్య కార్మికులకు పాద రక్షలు , సబ్బులు , కొబ్బరి నూనె , బెల్లం పంపిణీ కార్యక్రమాన్నిప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ. రెగ్యులర్ కార్మికులతో పాటు పారిశుద్ధ్య విభాగంలో పని చేస్తున్న ఔట్ సోర్స్ కార్మికులందరికీ కూడా రక్షణ పరికరాలతో పాటుగా పాద రక్షలు , సబ్బులు , కొబ్బరి నూనె , బెల్లం తదితర వస్తువులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాల రాజ్ కుమార్ , నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ లు నాగ భూషణం , సునీల్ , తదితరులు పాల్గొన్నారు.



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అభివృద్ధి పనులు నిర్వహణలో జాప్యం జరగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు మల్కాపూర్ లో ని ఎఫ్ ఎస్ టి పి సందర్శించారు. ఆయన వెంట జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) అరుణ శ్రీ , కమిషనర్ శ్రీ కాంత్ , ఎస్ ఇ చిన్నా రావు , పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు ఉన్నారు.

# బూస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వైద్య సేవ రత్న అవార్డు అందుకున్న ప్రభుత్వ వైద్యశాల ఫార్మసిస్టు పనకంటి సత్యనారాయణ...



రామగుండం **జూలై 24 జనం రిపోర్టర్ :** బూస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వైద్య సేవ రత్న అవార్డు అందుకున్న బసంత నగర్ ప్రభుత్వ వైద్యశాల ఫార్మసిస్టు పనకంటి సత్య నారాయణ ను అభినందించి, సన్మానం చేసిన డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్య సామాజిక స్వచ్ఛంద సేవకులు. మాజీ ఎంపిటిసి తన్నీరు కనకయ్య. దాసరి బాబు. తదితరులున్నారు. ప్రభుత్వ ఉద్యోగి తాను జీతం తీసుకుంటూ పని చేయడమే కాకుండా మానవయ్య కోణంతో పేద ప్రజల పట్ల సానుభూతితో వ్యవహరించి, హృదయాలకు దగ్గరగా ఉండే వ్యక్తిగా కరోనా విపత్కర పరిస్థితిలో చాలామందికి ధైర్యం చెప్పిన ఫార్మసిస్టు పనకంటి సత్యనారాయణ అని సామాజిక స్వచ్ఛంద సేవకులు దళితరత్న డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్య అన్నారు.

# ఎర్ర కాలువ వంతెన నిర్మించండి రాకపోకలు లేక ఇబ్బంది పడుతున్న గిరిజన గ్రామాలు



టి .నరసాపురం **జూలై 24 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా టి .నరసాపురం మండలం అప్పలరాజు గూడెం ఎర్ర కాలువ వంతెన నిర్మించమని గ్రామస్తులు అంటున్నారు వాగు పొంగినప్పుడు రాకపోకలు నిలిచిపోతున్నాయి నిత్యం రద్దీగా ఉండే ఈ వంతెన ప్రమాదకరంగా ఉంది, అలాగే నిత్యం ఈ వంతెన మీద నుండి రాకపోకలు ఎక్కువగా జరుగుతూ ఉంటాయి సుమారు ఐదు గిరిజన గ్రామాలు నిత్యం ఈ వంతెన మీద నుండి తిరుగుతూ ఉంటారు రైతులు వ్యవసాయ నిమిత్తం పొలాలకు వెళుతూ ఉంటారు పామాయిల్ రైతులు ట్రాక్టర్లతో రాకపోకలు సాగిస్తూ ఉంటారు వర్షం కారణంగా రాకపోకలు నిలిచిపోయాయి గిరిజనలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని గడుపుతున్నారు ఈ గ్రామాలకు అప్పలరాజు గూడెం, అబ్బుల్లాపురం, సాలిగూడం , మధ్యాహ్న పుగూడెం, గ్రామాలు రాకపోకలు నిలిచి పోయాయి ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని రాకపోకలు సాగిస్తున్నారు, వాగులో నుండి నడిచి గిరిజనులు వెళుతున్నారు తక్షణమే కూటమి ప్రభుత్వం ఏదైతే ఉందో స్పందించి ఈ వంతెనను నిర్మించాలని గ్రామస్తులు రైతులు కోరుకుంటున్నారు గిరిజనులు నిత్యవసర వస్తువులు కొనుక్కోవాలి అన్న ఈ వంతెన మీద నుండి కాలినడకన నిత్యం తిరుగుతూ ఉంటారు అలాగే రైతులు పంట పొలాలకు వెళ్లాలన్న ఈ వంతెన మీద నుండి వెళుతూ ఉంటారు నిత్యం వందల సంఖ్యలో వాహనదారులు తిరుగుతూ ఉంటారు వంతెన వర్షాకాలంలో గత కొన్ని సంవత్సరాలుగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు క్షణమే స్పందించి వంతెన నిర్మించాలని స్థానిక రైతులు ఐదు గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు



# కేటీఆర్ జన్మదిన వేడుకలుఘనంగా నిర్వహించిన బి ఆర్ఎస్ నాయకులు



ములుగు **జూలై 24 జనం రిపోర్టర్ :** బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ రావు ఆదేశానుసరం ములుగు జిల్లా పార్టీ కార్యాలయం లో బి ఆర్ ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షులు పాలేపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు మాజీ మంత్రివర్యులు శ్రీ కేటీ రామారావు జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథి గా ములుగు జడ్పీ చైర్పర్సన్ బడే నాగజ్యోతి మరియు మాజీ గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ హాజరై కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు సంబురాలు చేస్తూ కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్ ఎంపీటీసీ లు పోరిక విజయ్ రామ్ నాయక్ రమేష్ రెడ్డి వేల్పూరి సత్యనారాయణ రావు భూక్యా జంపన్న బుల్లెట్ ఓదెలు గద్దమిది భాస్కర్ కాసిం కోకిల మహేష్ ఐలన్న మెరుగు సంతోష్ నగేష్ సురేందర్ వెంకట స్వామి నేరెళ్ల శంకర్ సామెల్ కళ్యాణ్ గణేష్ చొక్కయ్య బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమని విజయవంతం చేశారు

# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు..!

బీసీ డిక్లరేషన్ అమలు చెయ్యకపొతే పోరాటాన్ని ఉద్రుతం చేస్తాం...

-బిజేపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి....



రామగుండం **జూలై 24 జనం రిపోర్టర్ :** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి సభలో ప్రభుత్వం ఎర్పడిన ఆరు నెలల్లో బీసి డిక్లరేషన్ ని అమలు చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పటి వరకు అమలు చెయ్యకుండా కాలయాపన చేస్తున్నారని రామగుండం బిజేపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి అన్నారు.ఎన్నికల ప్రచారంలో కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన హామీలలో ఎ ఒక్క హామీని నెరవేర్చకుండా, కాంగ్రేస్ ప్రభుత్వం విఫలమై ఒదన్నారు. దీనికి నిరసనగా భారతీయ జనతా పార్టీ ఓబీసి మొర్చా ఆద్వర్యంలో బిజేపి నాయకులంతా కలిసి



రామగుండం నియొజ కవర్గంలోని అన్నీ మండల రెవెన్యూ కార్యాలయాలలో నిరసన తెలియజేస్తూ, ఎమ్మార్వో కి వినతి పత్రాలని అందజేయడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా బుదవారం రామగుండం మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ ఆద్వర్యంలో రామగుండం మండల రెవెన్యూ కార్యాలయంలో అధికారి కి వినతి పత్రాన్ని అందజేడం జరిగిందన్నారు .అసెంబ్లీ ఎన్నికల మానిఫెస్టొలో, ఎన్నికల సమయంలో ఎర్పాటు చేసిన సభలలో ఇప్పటి ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి ఇచ్చిన హామీలలో ఎ ఒక్క హామీని నిలబెట్టు కోలెదన్నారు.బీసీ గణన పూర్తి చేసి బీసి కమీషన్ ఇచ్చిన నివేధిక అధారంగా 23 శాతం ఉన్న బీసి రిజర్వేషన్లని 43 శాతం పెంచుతామని, అలాగే కన్స్ ట్రక్షన్ అండ్ మెంటనెన్స్ కాంట్రాక్ట్ ఉద్యోగాలలో 42% అవకాశం కల్పిస్తామని అనడం జరిగిందన్నారు.మెరిట్ తో సంబందం లేకుండా బీసి విధ్యార్థులకి ఉచితంగా విధ్యని అందజేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. యాదవులకి రెండవ విడిత గోర్రెల పంపిణి కార్యక్రమంలో లబ్దీదారులకి అకౌంట్లలో రెండు లక్షల రూపాయలని నేరుగా వెయ్యడం జరుగుగుతుందని హామీ ఇచ్చారని తెలిపారు. అన్ని రకాలుగా బీసిలకి హామీలు ఇచ్చీ బీసీలని అనగదొక్కే కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని అన్నారు.దీనికి నిరసనగా ఈ నిరసన కార్యక్రమాలని చేపట్టడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం ఎర్పడిన ఆరు నెలల్లోనే ప్రజల్లో వ్యతిరేకత ఎర్పడిందని ఇందుకు సాక్ష్యం మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలే నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర నాయకులు మేరుగు హన్మంతు గౌడ్, క్యాతం వెంకటరమణ, ఓబిసి మోర్చా పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు పిడుగు కృష్ణ ముదిరాజ్, జక్కుల నరహరి జిల్లా మాజీ కార్యదర్శి , మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, గుండబోయిన భూమన్న, కోడూరి రమేష్, గోపగాని నవీన్ గౌడ్, అందే రాజ్ కుమార్,జక్కుల ప్రవీన్, పద్మ, మనోహర, అలకుంట మహేష్,గోగుల రమేష్,శ్రీకాంత్ బత్తుల తదితరులు పాల్గోన్నారు.

# భవానిపై మోపిన రౌడీషీట్ కేసును తక్షణమే. వెనక్కి తీసుకోవాలి....

జాతీయ ఎస్సి కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

రామగుండం **జూలై 24 జనం రిపోర్టర్ :** రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలు మహిళలకు సమాన హక్కులు కల్పిస్తున్నామని మహిళల ఆత్మగౌరాన్ని కాపాడుతూనే అన్ని రంగాల్లో అవకాశము కల్పిస్తున్నామని చెప్తూ సమాజంలో మహిళల పైన జరుగుతున్న వివక్షత దాడులు ,అత్యాచారాలు, హత్యలు ప్రతి రోజు దేశంలో ఏదో ఒక ప్రాంతంలో మహిళలపై జరుగుతూనే ఉన్నాయి.వీటికి బాధ్యులైన వారిపై ప్రభుత్వాలు కఠినంగా శిక్షించకపోవడం వలన మానవ మృగాలు మహిళ లపైన మళ్లీ మళ్లీ వికృత విధానాలు అవలంబిస్తున్నారు. మహిళల పైన జరుగుతున్న అకృత్యాలకు వ్యతిరేకంగా ప్రగతి శిల మహిళా సంఘాలు బాధ్యులైన మహిళలకు అండగా నిలబడి, మానవ మృగాలను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని, బాధ్యులకు వారి కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వపోలీస్ అధికారుల దృష్టికి తీసుకపోతు, రాజ్యాంగంలో మహిళలకు పొందుపరిచిన హక్కులను గుర్తుచేస్తూ మహిళలను చైతన్యపరుస్తూ ,సమస్యల పైన శాంతియుత దశల వారి ఆందోళన కార్యక్రమలు నిర్వహిస్తూ, మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడుతు నిరంతరం ఉద్యమిస్తున్న ప్రగతి శీల మహిళా సంఘం నాయకురాలు. ఎం.భవాని పై చెన్నూరు పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్, సి ఐ లు భూకబ్జాలు ,హత్యలు ,అత్యాచారాలు, గుండాయిజము, దోపిడీలు, రౌడీయిజం చేసే వారిపై పెట్టే రౌడీ షీట్ కేసును ఒక మహిళ అని చూడకుండా మహిళల ఆత్మగౌరాన్ని కాపాడే మహిళలకు రక్షణగా నిలబడే ప్రభుత్వ పోలీసు అధికారి, ఎం. భవానిపై రౌడీ షీట్ కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి కేసు పై మంచిర్యాల జిల్లా పోలీసుపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఈ కేసు విషయంపై మాకు సమాచారం లేదు తెలుసుకుంటామని దాటవేయడం జరుగుతుంది, ఇట్టి విషయాన్ని బుదవారం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్ కి ఎం .భవాని పై పెట్టిన రౌడీషీట్



కేసుపై వివరిస్తూ, కేసును ఉపసంహరించుకోవాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.దీనికి ఎస్సి కమిషన్ సభ్యులు స్పందిస్తూ పోలీస్ పై అధికారులతో మాట్లాడి భవాని పై పెట్టిన రౌడీషీట్ కేసును ఉపసంహరిం చుకునేలా కృషి చేస్తానని సానుకూలంగా స్పందించడం జరిగింది. అప్రాజ స్వామిక పద్ధతిలో ప్రగతి శీల మహిళా సంఘం నాయకురాలు భవానిపై మోపిన రౌడీషీట్ కేసును ఉపసంహరించుకోవాలని, ప్రగతి శీల మహిళా సంఘాలు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని, ప్రగతి శీల మహిళా సంఘం. భారత కార్మిక సంఘాల సమాఖ్య , ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తున్నాం అనిఈ వినతి పత్రం లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కే విశ్వనాథ్, ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు, ఎం భవాని. ప్రగతి శీల మహిళా సంఘం నాయకురాలు,కాంతయ్య. ఐఎఫ్టియు నాయకులు, దాముఖ లచ్చన్న రైతుకూలి సంఘం నాయకులు, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# మీకు కేసీఆర్ అవసరం లేదు.. మేం సరిపోతాం.. సీఎం రేవంత్‌కు కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్..!

తెలంగాణ రాష్ట్ర శాసనసభలో మంగళవారం కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై తీర్మానానికి సంబంధించి ప్రభుత్వం చర్చను ప్రారంభించింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ పలు అంశాలపై స్పందించారు. అలాగే, సభకు కేసీఆర్ రాకపోవడంపై స్పందించారు. దీనికి కేటీఆర్ ధీటుగా బదులు ఇచ్చారు. కేసీఆర్ గురించి, మా పార్టీ గురించి మాట్లాడే మాటలకు ఒకే సమాధానం చెబుతున్నానన్నారు. ఇక్కడుండే నాయకుడి స్థాయికి మేం చాలని.. కేసీఆర్ అవసరం లేదన్నారు. ఆయన వచ్చినా రాకపోయినా తప్పకుండా సమాధానం చెప్పే సత్తా మాకుందని స్పష్టం చేశారు. మీ సత్తా కూడా తెలుసునని.. కేసీఆర్ అవసరం లేదని.. మీకు తాము సరిపోతామన్నారు. తమకు సమాధానం చెప్పాలన్నారు. తీర్మానమని చెప్పారని ఎక్కడ ఉందని ప్రశ్నించారు. సీఎం తీర్మానం ప్రవేశపెట్టామని చెప్పారని.. మీరు ప్రవేశపెట్టిన తీర్మానం ఏదీ? అంటూ మంత్రి శ్రీధర్‌బాబును ప్రశ్నించారు. తీర్మానం లేకుండా చర్చ ఎక్కడున్నది ? ఇది స్వల్పకాలిక చర్చనా? తీర్మానమా? ఏం పెడుతున్నరో కూడా తెలియకుండా సభను నడుపుతున్నారని విమర్శించారు. దీనికి స్పందించిన మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ సభ్యుల అభిప్రాయాలను తీసుకొని ప్రవేశపెడుతామన్నారు. అనంతరం కేటీఆర్ మాట్లాడారు. తాము పదేళ్లు ప్రభుత్వాన్ని నడిపామని.. తీర్మానం ప్రవేశపెట్టే ముందు సంప్రదాయం ఏంటంటే.. అసలు ప్రభుత్వం ఏం చెప్పదలచుకున్నది ? ఏ అంశంపై చర్చ చేయదలచుకున్నది ? దానికి సంబంధించి ప్రతులు అందరికీ పంచాలి. ముఖ్యమంత్రి గతంలో మంత్రిగా పనిచేయలదని.. సభా వ్యవహారాలు అనుభవం లేకపోవచ్చున్నారు. శాసనసభ వ్యవహారాల మంత్రి సీనియర్ అని.. గతంలో శాసనసభ వ్యవహారాలు నిర్వహించారన్నారు. తాము చర్చలో పాల్గొంటామని.. బ్రహ్మాండంగా అభిప్రాయం చెబుతామన్నారు. ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్లకుండా ఊడాలన్నారు. తాము సిన్సియర్‌గా చెబుతున్నామని తమ పార్టీ తరఫున సీఎం, శ్రీధర్‌బాబు ఇచ్చిన స్టేట్‌మెంట్ స్వాగతిస్తున్నామని.. మద్దతిస్తామన్నారు. అయితే, దీనికి స్పందించిన సీఎం సభను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. అంతటితో ఆగకుండా మేనేజ్‌మెంట్ కోటా అనుకున్నానని.. అంతకంటే దారుణమంటూ అసందర్భ వ్యాఖ్యలు చేశారు. తాను జిల్లా పరిషత్, శాసన మండలి, శాసన సభ్యుడిగా, ఎంపీగా పని చేసిన.. ఇవాళ సీఎంగా పని చేస్తున్నానని.. స్వయంకృషి, కష్టపడి తెలుసుకొని అవగాహన కల్పించుకొని సభలోకి వచ్చాం. అయ్య, తాతపేరు చెప్పుకొని రాలేదన్నారు. సీఎం వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ.. ఓపిక



లేక రన్నింగ్ కామెంట్రీ అవసరమా? అని ప్రశ్నించారు. తాను కూడా పేమెంట్ కోటాలో ముఖ్యమంత్రి పదవి కొట్టేసినవ్ అనొచ్చు.. మాట్లాడడం తాను కూడా మాట్లాడుతానన్నారు. అయ్యల పేర్లు చెప్పి పదవులు అంటే రాహుల్ గాంధీని అంటున్నడా? రాజీవ్ గాంధీని అంటున్నడా ? అనేది నాకు తెలియదన్నారు. అయ్యల పేర్లు, మేనేజ్‌మెంట్ కోటా అని సభా నాయకుడు మాట్లాడొచ్చా? అంటూ నిలదీశారు. స్పీకర్ తమ హక్కులను కాపాడాలన్నారు. వారు మాట్లాడినప్పుడు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉందన్నారు. తాము ఇవాళ మేం స్పష్టంగా చెబుతున్నామని.. గవర్నమెంట్ ఏదైతే చర్చ ప్రారంభించిందో.. ఆ చర్చను స్వాగతిస్తున్నామన్నారు. వందశాతం సమర్థిస్తున్నాం అని చెబుతున్నామని.. ఈ బిజినెస్‌లో తీర్మానం అని ఇచ్చారని గుర్తు చేశారు. సబ్జెక్ట్‌పై చర్చ ఉంటే.. చర్చకు స్టేట్‌మెంట్ ఇవ్వాలని.. అప్పుడే సభ్యులు సిద్ధమవుతారన్నారు. మేం అధికార, ప్రతిపక్షంలో ఉన్నా ఏ పక్షంలో ఉన్నా మేం తెలంగాణ ప్రజల పక్షంమని.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎందుకు సమర్థిస్తున్నాం. స్వాగతిస్తున్నాం అంటే.. తప్పకుండా విశాల ప్రయోజనాలు దృష్ట్యా మాత్రమేనన్నారు. రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని.. కేంద్ర బడ్జెట్‌లో అన్యాయం జరిగింది కాబట్టి.. ప్రభుత్వం చర్చను పెట్టిందో సంపూర్ణంగా స్వాగతిస్తున్నామని చెబుతున్నామన్నారు.

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు పొడిగింపు



అసెంబ్లీ సమావేశాల పొడిగింపుపై కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సమావేశాలను ఆగస్ట్ 2వ తేదీ వరకు పొడిగించింది. తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు జోరుగా కొనసాగుతున్నాయి. అధికార, ప్రతిపక్షాల విమర్శలు, ఆరోపణలతో సభ హోరెత్తిపోతుంది. ఈ నేపథ్యంలోనే అసెంబ్లీ సమావేశాలను పోడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో ఆగస్ట్ రెండో తేదీ వరకు సమావేశాలు కొనసాగనున్నాయి. సభలో 25వ తేదీన రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. 26 వ తేదీన సెలవు ఉండటంతో 27న బడ్జెట్ పై సాధారణ చర్చతో పాటు డిప్యూటీ సీఎం సమాధానం ఉండనుంది. తర్వాత 28 తేదీ మరో సెలవు ఉండగా.. 29 న 19 పద్దులపై చర్చతో పాటు ఆమోదం కూడా ఆరోజే ఉండనుంది. ఇక 30 న మరో 19 పద్దులపై చర్చించి, ఆమోదం తెలపనున్నారు. అలాగే 31 తేదీన ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ, ఆమోదం జరగునున్నాయి. పొడిగించిన ఆగస్ట్ 1,2 తేదీలలో ప్రభుత్వ అజెండా, బిల్లులపై చర్చ చేపట్టనున్నారు. కాగా ముందుగా అసెంబ్లీ సమావేశాలు జూలై 31 వరకు జరిపించాలని నిర్ణయించినా.. చర్చలకు సమయం సరిపోదనే అంశాన్ని పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం సభను ఆగస్ట్ 2 వరకు పొగించింది.

## టీ20 సిరీస్‌కి ముందు భారత్ వార్నింగ్ ఇచ్చిన శ్రీలంక కోచ్ జయసూర్య!





టీమిండియాతో మూడు టీ20ల సిరీస్‌కి ముందు శ్రీలంక హెడ్ కోచ్, దిగ్గజ మాజీ క్రికెటర్ సనత్ జయసూర్య.. భారత జట్టుకు వార్నింగ్ ఇచ్చాడు. తమతో టీ20 సిరీస్ ఆడేందుకు వచ్చిన భారత జట్టులో ఆ ఆటగాళ్లు లేరని, దాన్ని అడ్వాంటేజ్‌గా తీసుకుంటూ.. టీమిండియాను చిత్తుగా ఓడిస్తామంటూ పేర్కొన్నాడు. టీమ్‌లో ఆ ఆటగాళ్లు లేరు.. అంటేనే మీకు అర్థమైపోయి ఉంటుంది.. వాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ అని. టీ20 వరల్డ్ కప్ 2024 విజయం తర్వాత.. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా అంతర్జాతీయ టీ20 క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. కోహ్లీ, రోహిత్ టీ20 రిటైర్మెంట్ తర్వాత.. టీమిండియా ఓ స్ట్రాంగ్ టీమ్‌ను ఎదుర్కోబోతుంది. అయితే.. టీమిండియాలో రోహిత్ శర్మ, కోహ్లీ ఎంత కీలక ఆటగాళ్లో ఒక దిగ్గజ క్రికెటర్ అయిన సనత్ జయసూర్యకు బాగా తెలుసు. అందుకే.. వాళ్లు లేని టీమిండియాను ఓడిస్తామంటూ పేర్కొన్నాడు. జయసూర్యకు హెడ్ కోచ్‌గా ఇదే తొలి సిరీస్ కావడం విశేషం. టీ20 వరల్డ్ కప్ 2024లో శ్రీలంక చెత్త ప్రదర్శన తర్వాత.. క్రిస్ సిల్వర్‌వుడ్ రాజీనామా చేయడంతో.. శ్రీలంక క్రికెట్ బోర్డు జయసూర్యను హెడ్ కోచ్‌గా నియమించింది. హెడ్ కోచ్‌గా తొలి సిరీస్‌లోనే టీమిండియా లాంటి ఛాంపియన్ టీమ్‌ను ఓడించి.. సక్సెస్‌ఫుల్‌గా తన సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టాలని జయసూర్య భావిస్తున్నాడు. టీమిండియాతో మూడు టీ20ల సిరీస్ కోసం ఇటీవలె శ్రీలంక క్రికెట్ బోర్డు జట్టును కూడా ప్రకటించింది. చరిత అసలంకను కొత్త కెప్టెన్‌గా నియమించింది. అయితే.. రోహిత్, కోహ్లీ లేని టీమిండియాపై గెలుస్తామంటూ జయసూర్య చేసిన కామెంట్స్‌పై భారత క్రికెట్ అభిమానులు రియాక్ట్ అవుతూ.. రోహిత్, కోహ్లీ లాంటి స్టార్లు లేకపోయినా.. ప్రస్తుతం భారత జట్టులో ఉన్న యంగస్టర్లు శ్రీలంకను చిత్తుగా ఓడిస్తారంటూ పేర్కొంటున్నారు. రోహిత్ ప్లేస్‌లో గిల్, కోహ్లీ పేస్‌లో సంజు శాంసన్ రఫ్ఫాడిస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరి టీ20 సిరీస్‌కి ముందు జయసూర్య చేసిన వ్యాఖ్యలపై మీ అభిప్రాయాలను కామెంట్ల రూపంలో తెలియజేయండి.

## బోటుపై అమాంతం దాడిచేసిన భారీ తిమింగలం..



హైదరాబాద్: చేపల వేటకు వెళ్లిన బోటుపై ఓ భారీ తిమింగళం దాడిచేసింది. దీంతో బోటు బోల్తాపడగా అందులోని ఇద్దరూ సముద్రంలో పడిపోయారు. ఆ తర్వాత వారిని కొందరు రక్షించారు. అమెరికాలోని న్యూహాంప్షైర్ వద్ద ప్రోట్స్మౌత్ హార్బర్ సముద్రంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 23 అడుగుల పొడవుండే బోటుతో కొందరు వ్యక్తులు చేపల వేటకు వెళ్లారు. అదే సమయంలో ఓ భారీ తిమింగలం బోటు సమీపానికి వచ్చింది. దీంతో సమీపంలోనే మరో బోటులో ఉన్న ఇద్దరు వ్యక్తులు దానిని వీడియో తీస్తుండగా ఊహించని ఘటన జరిగింది. తిమింగలం ఒక్కసారిగా గాల్లోకి ఎగిరి బోటుపై దాడిచేసింది. దీంతో ఆ బోటు బోల్తాపడింది. దీనిని ముందే ఊహించిన ఓ వ్యక్తి సముద్రంలో దూకేయగా, మరొకరు తిమింగలం దాడితో నీటిలో పడిపోయాడు. వెంటనే సమీపంలోని వ్యక్తులు కొందరు వారిని రక్షించారు.

## నిర్మలా సీతారామన్ దెబ్బకు బంగారం ధర ఢమాల్..

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మంగళవారం తన తొలి బడ్జెట్ (బడ్జెట్ 2024)ను సమర్పించిన విషయం తెలిసిందే. బడ్జెట్‌లో బంగారం, వెండి ధరలు తగ్గుతాయని ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారాన్ ప్రకటించిన వెంటనే బంగారం, వెండి ధరలు భారీగా పతనం అయ్యాయి. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం ముగిసే సమయానికి బంగారం ధర 10 గ్రాములకు దాదాపు రూ.4000 తగ్గింది.

ఇది కూడా :

2024: నిర్మలమ్మ పద్దులో తీపి కబురు.. వాహనదారులకు శుభవార్త..అదేంటంటే! బడ్జెట్‌లో కేంద్రం.. గోల్డ్, సిల్వర్ వంటి వాటిపై కస్టమ్స్ డ్యూటీని 15 శాతం నుంచి 6 శాతానికి తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో దేశీయంగా రిటైల్ డిమాండ్ పెరుగుతుంది. ఈ క్రమంలోనే ధరలు ఒక్కసారిగా పడిపోయాయని చెప్పొచ్చు. ఇటీవలి కాలంలో ఒక్కరోజులో ఇంత మొత్తం ఎప్పుడూ పడిపోలేదని చెప్పొచ్చు. వేలకు వేలు పతనమైంది. ఇక జూలై 24న దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసకుందాం.. దేశీయంగా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.64,940 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.70,850 వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.65,490, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.71,450 వద్ద కొనసాగుతోంది. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.65,090 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.71,000 వద్ద ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.64,940 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల70,850 ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.64,940 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.70,850 వద్ద కొనసాగుతోంది. విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.64,940, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.70,850 ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.64,940 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.70,850 ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.64,940 ఉండగా, 70,850 వద్ద ఉంది. ఇదిలా ఉండగా, వెండి ధర కూడా భారీగా తగ్గింది. నిన్న బడ్జెట్ కారణంగా కిలో వెండి ధరపై ఏకంగా 9వేలకుపైగా తగ్గుముఖం పట్టగా, ప్రస్తుతం వెయ్యి రూపాయలు తగ్గింది. తాజాగా కిలో వెండి ధర రూ.87,900 వద్ద కొనసాగుతోంది.

మిస్డ్ కాల్ ద్వారా బంగారం, వెండి ధరలు

మిస్డ్ కాల్ ద్వారా కూడా బంగారం, వెండి ధరలను తెలుసుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వ సెలవులు, శని, ఆదివాల్లో రేట్లను విడుదల చేయదు. 22 క్యారెట్లు, 18 క్యారెట్ల బంగారు ఆభరణాల ధర ఎంతో తెలుసుకోవాలంటే 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు. మిస్ట్ కాల్ చేసిన కొద్దిసేపటికే రేట్లు ద్వారా అందుతాయి. బంగారం లేదా వెండి ధరను తెలుసుకోవడానికి మీరు లేదా ని కూడా సందర్శించి ధరలను తెలుసుకోవచ్చు.

## హైదరాబాద్‌లో ఉంటున్నారా.. కొత్త వైరస్ వచ్చేసింది..

రోజుకో కొత్త రకం వైరస్‌లు పుట్టుకొస్తున్నాయి. ఉన్నట్లుంది మనిషిలో ఎన్నో మార్పులు.. సాధారణ పరీక్షలకు దొరకడం లేదు. ఏమిటో తెలుసుకునేలోపు మనలో దూరిన వైరస్ ప్రాణంతకంగా మారుతోంది. ఈ మధ్య కాలంలో తెలంగాణ వ్యాప్తంగా కొత్త వైరస్ కలకలం రేపుతోంది. అదే నోరో వైరస్.. ఇటీవల కాలంలో నోరో వైరస్ కేసులు హైదరాబాద్ పరిసరాల్లో ఎక్కువగా నమోదవుతున్నాయి. అసలు నోరో వైరస్ అంటే ఏంటి.. లక్షణాలు ఎలా ఉంటాయనేది తెలుసుకుందాం. హైదరాబాద్‌లోనే నోరా వైరస్ కేసులు ఎందుకు పెరుగుతున్నాయి.. గత వారం రోజుల వ్యవధిలో పాతబస్తీ ప్రాంతంలో సుమారు వందల సంఖ్యలో నోరో వైరస్ కేసులు నమోదయ్యాయి. కొత్త వైరస్‌ను అంటువ్యాధిగా వైద్యులు గుర్తించారు. ఇది ఒకరి నుంచి మరొకరికి సోకుతుంది. నోరో వైరస్‌ను వింటర్ వామిటింగ్ బగ్ అని కూడా పిలుస్తారు. వానాకాలంలో ఈ వైరస్ సోకుతుంది. ప్రధానంగా అశుభ్రత వలన ఈవైరస్ అభివృద్ధి చెందుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

వైరస్ లక్షణాలు..

నోరో వైరస్ లక్షణాలు నోరో వైరస్ సోకిన వారు వాంతులు, విరేచనాలతో బాధపడతారు. ఇది ఒక రకమైన అంటువ్యాధి. ఒకరి నుంచి మరొకరికి ఎక్కువగా వ్యాపిస్తుంది. వైరస్ సోకిన వ్యక్తులతో సన్నిహితంగా ఉన్నవారికి లేదా కలుషితమైన పరిసరాల వల్ల ఈవైరస్ సులభంగా వ్యాపిస్తుంది. ఈ వైరస్ సోకిన వారిలో చాలామంది రెండు, మూడు రోజుల్లోనే కోలుకుంటారు.

# బంగారంతో పాటు వెండి ధరలు కూడా తగ్గాయి



బంగారం వెండి ధరలు భారీగా పతనమవుతున్నాయి, ముఖ్యంగా నిన్న బడ్జెట్ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కొత్త పథకం ఫలితంగా బంగారం ధర భారీగా పడిపోయే అవకాశం ఉంది. త్వరలో 10 గ్రాములకు రూ.50,000 తగ్గుతుంది. అయితే బంగారం ధర ఎంత తగ్గుతుంది? ఇప్పుడు బంగారం ధర ఎంత? పూర్తి సమాచారం కోసం మరింత చదవండి నరేంద్ర మోడీ ప్రభుత్వంలో మళ్లీ ఆర్థిక శాఖను పొందిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నిన్న బడ్జెట్‌ను సమర్పించారు. దీంతో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ సమర్పణ సందర్భంగా మహిళలపై భారీ అంచనాలు నెలకొన్నాయి. గత 1 సంవత్సరంలో బంగారం వెండి ధరలు భారీగా పెరిగాయి. అందువల్ల, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్-2024 సమయంలో బంగారం మరియు వెండి ధరలను తగ్గించడానికి ఒక ముఖ్యమైన ప్రకటన చేస్తారనే కోరిక ఉంది. ఆ కల ఇప్పుడు నిజమైంది మరియు బంగారం వెండిపై కస్టమ్స్ విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది, తద్వారా బంగారం వెండి ధరలు తగ్గుతున్నాయి.

బంగారం ధర 50 వేల రూపాయలు?

ఇలా బంగారం ధర పెరిగితే పెట్టుబడిదారులు సంతోషిస్తారు, కానీ ఆభరణాలను ఇష్టపడే మహిళలు మాత్రం బంగారం ధర తగ్గితేనే సంతోషిస్తారు. అటువంటి పరిస్థితిలో, బడ్జెట్-2024 ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగా, బంగారం మరియు వెండి ధరలు భారీగా తగ్గుతాయని భావిస్తున్నారు. నిన్న బడ్జెట్ పూర్తయిన తర్వాత 100 గ్రాముల బంగారం ధర రూ.29,900 తగ్గగా, 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర 100 గ్రాముల ధర రూ.7,08,600కి పడిపోయింది. అదేవిధంగా ఆభరణాల 22 క్యారెట్ల బంగారం ధర కూడా భారీగా తగ్గుముఖం పట్టగా, ప్రస్తుతం 100 గ్రాముల ఆభరణాల బంగారం ధర రూ.27,500 తగ్గింది. ఇప్పుడు 10 గ్రాముల ఆభరణాల బంగారం ధర రూ.2,750 తగ్గింది, ధర తగ్గింపు తర్వాత, ఆభరణాల బంగారం 10 గ్రాములు రూ.64,950కి విక్రయిస్తోంది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.3,500 తగ్గింది. దీంతో బెంగళూరులో ఇప్పుడు వెండి కిలో రూ.88,000కు విక్రయిస్తున్నారు. తద్వారా త్వరలో నగల బంగారం 10 గ్రాములకు 50,000 రూపాయలకు చేరుకుంటుందని అంచనా.

# 20 లక్షల ముద్ర లోన్ ఎవరు అర్హులు??




కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో బడ్జెట్ సమర్పించిన క్రమంలో ముద్రా రుణాన్ని ప్రస్తుతం ఉన్న రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచనున్నట్లు ప్రకటించారు. చిన్న తరహా సంస్థలు, చిన్న వ్యాపారులకు ఆర్థికంగా మద్దతు అందించడం, ఎంటర్‌ప్రెన్యూర్ షిప్‌ను ప్రోత్సహించడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాన్ మంత్రి ముద్ర యోజన- %ూవీవీ% అనే స్కీమ్‌ను 2015లో ప్రవేశపెట్టింది. అంటే మైక్రో యూనిట్స్ డెవలప్‌మెంట్ అండ్ రీఫైనాన్స్ ఏజెన్సీ లిమిటెడ్ అని అర్థం. వ్యవసాయేతర రంగాల్లో నిమగ్నమై ఉన్న చిన్న తరహా సంస్థలు, వ్యక్తులకు లోన్లు అందించడమే ఈ స్కీమ్ యొక్క ప్రధాన ఉద్దేశం. ఈ స్కీం కింద ఇప్పటికే లక్షల కోట్ల రుణాల్ని మంజూరు చేశాయి బ్యాంకులు. ఈ స్కీం కింద ఏకంగా 40 కోట్ల మందికిపైగా లబ్ధి పొందారని కేంద్ర ప్రభుత్వం ఇదివరకే స్వయంగా వెల్లడించింది.కొత్తగా ఏదైనా వ్యాపారం ప్రారంభించాలనుకు వారి కోసం, వ్యాపార విస్తరణ కోసం ఆర్థిక చేయూత అందించడానికి రూ. 10 లక్షల దాకా తనఖా/ష్యూరిటీ లేని లోన్లు అందించేందుకు 2015, ఏప్రిల్ 8న పీఎం నరేంద్ర మోదీ ఈ స్కీమ్ ప్రారంభించారు. ట్రేడింగ్, సర్వీసెస్, మ్యానుఫ్యాక్చరింగ్ వంటి రంగాల్లో ఉన్న భారతీయ పౌరులు ఎవరైనా పీఎం ముద్ర లోన్ పొందే అవకాశం ఉంటుంది.ఇంకా అలాగే కొత్త వారికి కూడా లోన్ పొందే అవకాశం ఉంది. ఇక తాజాగా ప్రకటించిన బడ్జెట్ లో కేంద్రం ఈ రుణాన్ని 10 లక్షల నుంచి 20 లక్షలకు పెంచింది. ఇప్పుడు 50 వేలు నుంచి 20 లక్షల వరకు ఈ లోన్ ని పొందవచ్చు. ఇందులో ఎలాంటి ష్యూరిటీ కానీ తనఖా కానీ అవసరం లేదు. ఇక ఈ ముద్ర రుణాలను బ్యాంకులు, ఇతర నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థలు ఇంకా మైక్రో ఫైనాన్స్ సంస్థలు అందిస్తాయి. వాణిజ్య బ్యాంకులు, ఆర్ఆర్బీలు, కోఆపరేటివ్, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు కూడా ఈ లోన్లని అందిస్తాయి. అయితే మీరు దీనికి దరఖాస్తు చేసుకుంటే.. ఎంత డబ్బు కావాలని మీరు దరఖాస్తు చేసుకున్నారో దానిలో 10శాతం మీరు సమకూర్చుకోవాల్సి ఉంటుంది. మిగిలిన 90శాతం ఇందులో రుణంగా మంజూరు చేస్తారు. మీరు ఈ పీఎం ముద్ర లోన్ కోసం ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అందుకోసం వెబ్ సైట్లో కి వెళ్లి, అందులో ముద్ర లోన్స్ అనే ఆప్షన్ లోకి వెళ్లి రిజిస్ట్రేషన్ అవ్వాలి. ఆ తరువాత ఐడెంటిటీ ప్రూఫ్, అడ్రస్ ప్రూఫ్, ఇతర బిజినెస్ పత్రాలు(బ్యాంక్ స్టేట్ మెంట్,

# టేకాఫ్ అవుతుండగా కూలిన విమానం..!



నేపాల్ రాజధాని కాఠ్మాండూలో ఘోర విమాన ప్రమాదం చోటు చేసుకుంది. కాఠ్మాండూ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అవుతున్న సమయంలో ఆ విమానం కూలిపోయింది. ఆ విమానంలో మొత్తం 19 మంది ఉన్నారు. ఇప్పటివరకు నలుగురి మృతదేహాలను వెలికి తీశారు. కాఠ్మాండూలోని త్రిభువన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుంచి బుధవారం ఉదయం శౌర్య ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం బయల్దేరింది. విమానం టేకాఫ్ అవుతున్న సమయంలో క్రాష్ అయింది. దాంతో మంటలు చెలరేగి పెద్ద ఎత్తున పొగలు వ్యాపించాయి. ఆ విమానంలో సిబ్బందితో సహా మొత్తం 19 మంది ఉన్నారు. ఈ ప్రమాదంలో విమానం మొత్తం దగ్ధమైంది. దీంతో ఆ విమానంలో ఉన్న 19 మందిలో 18 మంది మరణించారు. విమాన పైలెట్ తీవ్ర గాయాలపాలయ్యాడు. సమాచారం అందుకున్న వెంటనే సహాయక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఎమ్ఆర్ సఖ్యగా గుర్తించి సిబ్బంది, అతడిని విమానం నుంచి బయటకు తీసి కాఠ్మాండూ మెడికల్ కాలేజ్ హాస్పిటల్‌కు తరలించారు. పైలెట్‌కు కంటిపై గాయాలు అయినట్టు తెలుస్తోంది. చికిత్స అనంతరం అతడు కోలుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. ప్రత్యక్ష సాక్షులు చెప్పిన సమాచారం ప్రకారం. ఆ విమానం రన్ వైపై వెళుతుండగా జారిపోయి దాని రెక్క కిందకు తగిలింది. దీంతో మంటలు చెలరేగాయి. విమానం గాల్లోకి ఎగిరిన తర్వాత ఆ మంటలు మరింత పెద్దవై విమానం క్రాష్ అయిపోయింది. ఆ విమానం స్థానిక శౌర్య ఎయిర్‌లైన్స్‌కు చెందినది. కాగా, ఇటీవలి కాలంలో నేపాల్‌లో విమాన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. బడ్జెట్ కొరత కారణంగా సరైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకపోవడం, అక్కడి అననుకూల పరిస్థితులు ఈ ప్రమాదాలకు కారణాలు. అక్కడ రన్ వేలు మంచుతో నిండిన కొండల మధ్యలో ఉంటాయి. అలాంటి పరిస్థితుల్లో విమానాలను నడపడం బాగా అనుభవం ఉన్న పైలెట్లకు కూడా కత్తి మీద సామే అని నిపుణులు పేర్కొంటున్నారు.

# తల్లికి వందనం ఒక బిడ్డకేనా - తేల్చేసిన మంత్రి లోకేష్..!!




ఏపీలో పథకాల అమలు పైన చర్చ మొదలైంది. అధికారంలోకి వస్తే బడికి వెళ్లే ప్రతీ బిడ్డకు రూ 15 వేలు చొప్పున తల్లికి వందనం పథకం అమలు చేస్తామని టీడీపీ హామీ ఇచ్చింది. ఈ పథకం అమలు విషయం లోనూ అనేక రకాల అంశాలు ప్రచారంలోకి వచ్చాయి. ఒక బిడ్డకే అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్దమవుతోందనే వార్తలు వినిపించాయి. ఈ పథకం అమలు..లబ్దిదారుల ఖరారు గురించి మంత్రి లోకేష్ స్పష్టత ఇచ్చారు. కీలక అంశాలను వెల్లడించారు.

పథకం అమలుపై

తాము అధికారంలోకి వస్తే ఇంట్లో ఎంతమంది బడికి వెళ్లే బిడ్డలుంటే అందరికీ రూ 15 వేలు చొప్పున తల్లుల ఖాతాల్లో నగదు జమ చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ లో ఈ పథకానికి ఎక్కువ ప్రాచుర్యం కల్పించారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఈ పథకం అమలు పైన చర్చ మొదలైంది. కొద్ది రోజుల క్రితం లబ్దిదారుల ఆధార్ కు సంబంధించి ప్రభుత్వం ఒక జీవో విడుదల చేసింది. ఆ జీవో ద్వారా కొన్ని అనుమానాలు తెర మీదకు వచ్చాయి. దీంతో, ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది.

అందరికీ అందిస్తాంల

ఇప్పుడు మంత్రి లోకేష్ ఈ పథకం అమలు గురించి క్లారిటీ ఇచ్చారు. తాము హామీ ఇచ్చిన విధంగానే ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ రూ 15 వేలు చొప్పున తల్లికి వందనం అమలు చేస్తామని స్పష్టం చేసారు. ఎలాంటి కోతలు లేకుండా రూ 15 వేలు ఇస్తామన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థల్లో చదువుతున్న ప్రతీ విద్యార్థికి అమలు చేస్తామని చెప్పారు. తల్లి తండ్రులు, మేధావులతోనూ చర్చలు చేసిన తరువాత విధివిధానాలు ఖరారు చేస్తామని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ పథకం అమల్లోకి వచ్చే అవకాశం కనిపిస్తోంది.

వ్యతిరేకం కాదు

ఇక, ఇంగ్లీష్ విద్యకు ఎన్డీఏ ప్రభుత్వం వ్యతిరేకం కాదని లోకేష్ స్పష్టం చేసారు. కానీ ఉపాధ్యాయులకు సరైన ట్రైనింగ్ లేకుండా ఇంగ్లీష్ విద్య అమలు సాధ్యం కాదన్నారు. మూడో తరగతి నుండి ,పదవ తరగతి వరకు ,విద్యార్థులకు టోఫెల్ శిక్షణ ,పరీక్షలు వల్ల పిల్లల పై ఎక్కువ ఒత్తిడి పడుతుందన్నారు. టోఫెల్ శిక్షణ లో అమెరికన్ యాక్సెంట్ వల్ల విద్యార్థులు కన్ఫ్యూజ్ అవుతున్నారన్నారు. గత ప్రభుత్వం నిర్వ హించిన నాడు నేడు పథకం వల్ల పెద్దగా ప్రయోజనం కనిపించలేదని వ్యాఖ్యానించారు. నాడు నేడు లో ,పాఠశాలలు అభివృద్ధి చెందితే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గిందని ప్రశ్నించారు.

# తెలుగు రాష్ట్రాల్లో జోరు వానలు



గత నాలుగైదు రోజుల నుంచి రెండు కురుస్తున్నాయి. బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. అంతేకాక రానున్న మూడు రోజులు ఏపీ, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో కుండపోత వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. నైరుతి రుతుపవనాలు వల్ల ఏపీ, తెలంగాణలో జూన్ నెల ప్రారంభం నుంచే వర్షాలు మొదలయ్యాయి. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. ఈ క్రమంలో మరో మూడ్రోజుల పాటు అటు తెలంగాణ, ఇటు ఏపీలో భారీ వర్షాలు కురుస్తాయంటున్నారు వాతావరణ శాఖ అధికారులు. అధికారులు, జనాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలంగాణలో మరో మూడు రోజులు పాటు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉత్తర ఛత్తీస్‌గఢ్ వద్ద అల్పపీడనం కేంద్రీకృతమైందని.. ప్రస్తుతం తూర్పు మధ్యప్రదేశ్ మీదుగా కొనసాగుతుందని తెలిపింది. అల్పపీడనం కారణంగా రాష్ట్రంలో గత నాలుగైదు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు.. మరికొన్ని జిల్లాల్లో ముసురు కొనసాగుతుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే వర్షాలు ఇప్పట్లో తగ్గేలా కనిపించడం లేదు. నేడు తెలంగాణలోని ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, హన్మకొండ, ములుగు, కామారెడ్డి, సంగారెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలపడమే కాక ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు వాతావరణ శాఖ అధికారులు.

ఏపీలో 3 రోజులు కుండపోత..

రానున్న మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో అల్పపీడనం బలహీనపడిందని.. ఈ కారణంగా రానున్న 24 గంటల్లో కోస్తాంధ్రాలో పలుచోట్ల, అలానే రాయలసీమలో అక్కడక్కడా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. అలానే ఉత్తర కోస్తా తీరం వెంబడి బలమైన గాలులు వీస్తున్నాయని.. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని హెచ్చరికలు జారీ చేసింది. రానున్న మూడు రోజుల పాటు ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని.. జనాలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు సూచించారు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలకు అప్రమత్తంగా ఉండాలన్నారు. అవసరం అయితేనే బయటకు వెళ్లాలని.. చెట్ల కిందకు అసలు వెళ్లరాదని సూచించారు.

# సముద్రం కింద ఉన్న శివాలయం అందరినీ ఆశ్చర్యపరిచింది:



ఈ ఆలయం లో కత్ లోనే ఒక మహా అద్భుతం .. సముద్రం కింద శివాలయం. భక్తులు సముద్ర తీరం వెంబడి రెండు కిలోమీటర్లు నడిచి తమ ఇష్ట దైవాన్ని ప్రార్థించటానికి వస్తారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 1 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మారుతున్న సముద్రం ఒక అద్భుతమైన దృశ్యం ఒంటిగంట తర్వాత ఆలయానికి ఇరువైపులా నీటిమట్టం తగ్గుముఖం పట్టి, శివుడిని ఆరాధించేందుకు భక్తులకు మార్గం కల్పిస్తారు. ఆలయ ప్రాంగణంలోని పాండవుల కొలనులో భక్తులు కాళ్లు, చేతులు శుభ్రం చేసుకున్న అనంతరం పూజలు నిర్వహించారు.

రాత్రికి ఆలయం మళ్లీ సముద్రగర్భంలో ఉంటుంది.

ఈ ఆలయం గుజరాత్‌లోని భావ్‌నగర్‌లోని కొలియాక్‌లో ఉంది. ఇక్కడ ప్రార్థనా మూర్తులు పంచపాండవులచే పూజించబడిన ఐదు స్వయంభూ శివలింగాలు. దానితో పాటు, ప్రతి లింగానికి ముందు ధన్యవాదాలు. ఈ ఆలయ పురాణం ఇలా ఉంటుంది. మహాభారత యుద్ధంలో గెలిచిన పాండవులు ఎంతగానో బాధపడి, తమ తప్పిదమే అయినా తమ బంధు మిత్రులను చంపవలసి వచ్చిందంటే, ఈ పాపానికి పరిహారం ఏమిటి. అన్ని దుఃఖాలకు పరిష్కారం అయిన కృష్ణుడినే వారు భయపడ్డారు. శ్రీ కృష్ణుడు వారికి నల్ల జెండా మరియు నల్ల ఆవును ఇచ్చాడు. ఈ జెండా మోసేవాడు నల్ల ఆవును అనుసరించమని సూచించాడు. ఎప్పుడైతే ఈ ఇద్దరూ తెల్లవారుతుందో అప్పుడే వారి దోషాలు పోతాయని, అక్కడ శివుని సన్నిధి ఉందని, అక్కడ శివుని గురించి తపస్సు చేయడం మంచిదని సలహా ఇచ్చాడు. పంచపాండవులు ఈ సూచనను పాటించి పగలు రాత్రి సంచరించారు. అనేక పవిత్ర స్థలాలను సందర్శించారు. కానీ ఆవు మరియు జెండా నలుపు. దారిలో కొల్యాక్ సముద్రతీరానికి చేరుకున్నారు. ఆ సమయంలో తెల్లటి ఆవు ఉండేది, చేతిలో జెండా తెల్లగా ఉంది. ఇది శ్రావణ మాసంలోని అమావాస్య అని నమ్ముతారు. అక్కడ పాండవులు తపస్సు ప్రారంభించారు. ఒక్కొక్కరి ముందు ఒక్కో శివలింగంగా శివుడు ప్రత్యక్షమయ్యాడు. శివుని ప్రేమకు ముగ్ధులై ఎంతో భక్తిశ్రద్ధలతో శివలింగాలను పూజించి వెనుదిరిగారు. పంచపాండవులు మహాదేవుడిని కల్మషం లేని మహాదేవుడిగా పూజించడం ప్రారంభించారు. అమావాసి రోజుల్లో ఇక్కడ ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఇక్కడ చితాభస్మాన్ని నిమజ్జనం చేయడం వల్ల చనిపోయిన వారి ఆత్మలకు మోక్షం లభిస్తుందని నమ్మకం. ఆలయంలో ధ్వజాన్ని మార్చడం సంవత్సరానికి ఒకసారి జరుగుతుంది. ఇది భావంగార్ రాజవంశం హక్కు. ఈ మారుతున్న జెండా తరువాతి 364 రోజుల పాటు అలాగే ఉండిపోయింది మరియు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న అలలు లేదా వేలాది మందిని చంపిన సునామీ వల్ల నేలకూలలేదు. వరదలు, తుఫానులు మరియు సముద్రాలు అల్లకల్లోలంగా ఉన్నప్పటికీ, రాతి ఆలయం యొక్క 20 అడుగుల ఎత్తైన స్తంభానికి సంవత్సరాలుగా ఎటువంటి నష్టం జరగకపోవడం కూడా ఆశ్చర్యం.

# జియో, ఎయిర్ టెల్ కు షాకిస్తూ బీఎస్ఎన్ఎల్ సంచలనం..

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) సంతృప్త ప్రాజెక్ట్ కింద 1000 4%+% టవర్లను ఇన్‌స్టార్ చేసినట్లు ప్రకటించింది. ఈ సంతృప్త ప్రాజెక్ట్‌తో సంస్థ గ్రామీణ లేదా అన్‌కవర్డ్ గ్రామాలను హై-స్పీడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ ఇవ్వాలని అనుకుంటుంది. ప్రభుత్వ రంగ టెలికాం కంపెనీ స్వదేశీ 4 టెక్నాలజీ స్టాక్‌ను అమలు చేస్తోంది. నెట్‌వర్క్ కోర్‌ను సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ అందిస్తోంది. రేడియో గేర్‌ను తేజస్ నెట్‌వర్క్స్ అందిస్తోంది. (టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్) సిస్టమ్స్ ఇంటిగ్రేటర్‌గా వ్యవహరిస్తోంది. బీఎస్ఎన్ఎల్ కోసం (గ్రామాలు) కవర్ చేసేందుకు 4సంతృప్త ప్రాజెక్టును కేంద్రం ప్రకటించింది. వెనుకబడిన ప్రాంతాలకు చెందిన వినియోగదారులకు హై-స్పీడ్ కనెక్టివిటీని అందించడం దీని లక్ష్యం. ప్రభుత్వం యూనివర్సల్ సర్వీస్ ఆబ్లిగేషన్ ఫండ్ ద్వారా ఈ ప్రాజెక్టుకు నిధులు సమకూరుస్తోంది. ఇదే కాకుండా, భారతదేశం అంతటా దాదాపు లక్ష టవర్లను 4కి అప్‌గ్రేడ్ చేస్తోంది. బీఎస్ఎన్ఎల్ స్వదేశీ ని ప్రారంభించాలని ప్రభుత్వం కోరుతోంది. ఐదేళ్లలో ప్రకటించిన బహుళ ఉపశమన ప్యాకేజీల ద్వారా స్పెక్ట్రమ్ ఇప్పటికే బీఎస్ఎన్ఎల్ కోసం రిజర్వ్ చేయబడింది. 4 రోల్‌అవుట్‌ను వేగంగా ట్రాక్ చేసేందుకు, జవాబుదారీతనాన్ని నిర్ధరించేందుకు దేశం కొత్త టెలికాం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, బీఎస్ఎన్ఎల్ రోజువారీ 4%+% రోల్‌అవుట్ లక్ష్యాలను కలిగి ఉంటుందని ప్రకటించారు. పురోగతిని మంత్రి, టెలికాం సెక్రటరీ ట్రాక్ చేస్తారు. ప్రభుత్వ ఆధీనంలో నడిచే ఈ సంస్థ కస్టమర్లను వేగంగా కోల్పోతోంది. కస్టమర్లను పెంచుకునేందుకు ప్రమోషనల్ స్కీమ్‌లను అమలు చేస్తోంది, అయితే, అది కంపెనీ కోసం విజయవంతంగా పాన్ చేయబడిందా? లేదా? అనేది కాలక్రమేణా తెలుస్తుంది. ప్రభుత్వ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ రూ. 107 నుంచి రూ. 1499 వరకు కొత్త ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్‌లను ప్రవేశపెట్టింది. ఈ సంస్థలో తక్కువ డబ్బుతో ఎక్కువ ప్రయోజనాలను పొందుతారు. కొత్త ప్లాన్ కోసం చూస్తున్నవారైతే. బీఎస్ఎన్ఎల్ రూ. 229 ప్రీపెయిడ్ ప్లాన్ మంచి ఎంపిక. రోజంతా ఫోన్‌లో మాట్లాడినప్పటికీ, ఈ ప్లాన్ సరిపోతుంది.

### ఎయిర్‌టెల్, జియో కంటే కూడా..

బీఎస్ఎన్ఎల్ రూ. 229 ప్లాన్‌ను జియో, ఎయిర్ టెల్ వంటి ప్రైవేట్ టెలికాం కంపెనీల ప్లాన్లతో పోలిస్తే చాలా చవక. ఇందులో అనేక ప్రయోజనాలున్నాయి. ఈ ప్లాన్ గురించి తెలుసుకుందాం.

### రూ. 229 ప్లాన్ వివరాలు

బీఎస్ఎన్ఎల్ ప్రీపెయిడ్ ప్లాన్ రూ. 229తో అపరిమిత కాలింగ్ వస్తుంది. ఇందులో 2 లభిస్తుంది. ఇంటర్నెట్‌ని ఉపయోగిస్తున్నా.. ఆన్‌లైన్ వీడియోలను చూసినా.. సోషల్ మీడియాలో సమయాన్ని వెచ్చించినా, ఈ డేటా కవర్ చేస్తుంది. ఇది కాకుండా ప్రతి రోజూ 100 లు, ఆన్ మొబైల్ గ్లోబల్ లిమిటెడ్ ద్వారా ఎరీనా మొబైల్ గేమింగ్ నుంచి గేమింగ్ ప్రయోజనాలు ఉన్నాయి.

### రూ. 229 నెల వాలిడిటీ

ఈ రూ.229 ప్లాన్ ప్లాన్‌ల భిన్నంగా ఉంటుంది. ఇతర ప్లాన్‌ల చెల్లుబాటు నెల కంటే తక్కువ లేదంటే ఎక్కువ. అయితే, ఇది నెల పూర్తికాల వ్యవధితో అందించిన ప్లాన్. ఈ ప్లాన్ ప్రత్యేకత ఏంటంటే దీని వాలిడిటీ పూర్తి నెల ఉంటుంది. మీరు జూలై 1న రీఛార్జి చేసుకుంటే.. ఆగస్టు 1 వరకు ఉంటుంది. అంటే ప్రతినెలా అదే తేదీలో మొబైల్‌కి రీఛార్జ్ చేసుకోవచ్చు, మళ్లీ మళ్లీ రీఛార్జి చేసుకునే అవసరం లేదు.

# ఐఐటీ సీటు వచ్చినా.. గొర్రెలు కాసిన విద్యార్థిని..



తెలుగు రాష్ట్రాల విద్యార్థులు పరీక్షలు ఏదైనా.. ర్యాంకుల్లో ముందు వరుసలో ఉంటున్నారు. నీట్, ఐఐటీ, జేఈఈతోపాటు జాతీయస్థాయి పోటీ పరీక్షల్లోనూ సత్తా చాటుతున్నారు. జాతీయస్థాయిలో ప్రముఖ విద్యా సంస్థల్లో సీట్లు సాధిస్తున్నారు. చదువులను సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేసుకుని ఉన్నత ఉద్యోగాలు సాధిస్తున్నారు. ఇందుకు గూగుల్, విప్రో లాంటి మల్టీనేషనల్ కంపెనీల సీఈవోలే ఉదాహరణ. అయితే కొంతమంది చదువుల తల్లి కటాక్షం ఉన్నా.. లక్ష్మీ కటాక్షం లేకుండా ఉన్నత చదువులకు దూరమవుతున్నారు. ఎలాంటి కోచింగ్, ఆర్థిక సపోర్టు లేకుండా వాటిని అధిగమించి ఉత్తమ ర్యాకుంగు సాధించడంతోపాటు ఉన్నత విద్యాసంస్థల్లో సీటు సాధిస్తున్నారు. అయితే ఆ కోర్సులు ఫీజు రీయింబర్స్‌మెంట్ పరిధిలోకి రాకపోవడం, ఇతర రాష్ట్రాల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలులో లేకపోవడం వంటి కారణాలతో ఉన్నత విద్యకు అవసరమయ్యే ఫీజులు కట్టలేకపోతున్నారు. దీంతో చదువులకు దూరమవుతున్నారు. బాగా చదువకోవాలని ఆశపడుతున్నా పరిస్థితులు మాత్రం అనుకూలించక వారి ప్రతిభ అడవి కాచిన వెన్నెలలాగే మారుతోంది. తాజాగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఓ యువతి ఐఐటీలో సీటు వచ్చినా చదువుకోలేని పరిస్థితి ఉంది. పైచదువులు చదువుకోవాలని ఆసక్తి ఉన్నా, ప్రతిభ ఉన్నా చదువుకోలేని పరిస్థితి వచ్చింది. వీర్నపల్లి మండలం గోనే నాయక్ తండాకు విద్యార్థిని కూడా ఇదే పరిస్థితి నెలకొంది. తండాకు చెందిన బదావత్ రాములు-సరోజ దంపతులకు ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. ఇద్దరు అమ్మాయిలు డిగ్రీ వరకు చదువుకుని తల్లిదండ్రులకు వ్యవసాయ పనుల్లో సాయపడుతున్నారు. మూడో కూతురు మధులత జేఈఈ మెయిన్‌లో ప్రతిభ కనబర్చింది. ఎస్టీ కేటగిరీలో 824వ ర్యాంక్ సాధించింది. ఆమెకు పాట్నా ఐఐటీలో సీటు లభించింది. అయితే రూ.3 లక్షల ఫీజు చెల్లించలేని స్థితిలో ఇంట్లో పెంచుతున్న మేకలను కాస్తోంది.

సమీపిస్తున్న గడువు..

మధులత పాట్నా ఐఐటీలో సీటు పొందాలంటే జూలై 27వ తేదీలోగా ఫీజు చెల్లించాలి. లేదంటే సీటు రద్దవుతుంది. వ్యవసాయం చేసుకుంటూ ముగ్గురు బిడ్డలను చదివించాడు మధులత తండ్రి రాములు. మధులతను ఐఐటీ చదివించే ఆర్థిక స్తోమత లేకపోవడంతో దాతలు సాయం చేస్తేనే చదవిస్తానంటున్నాడు. దాతలు సాయం చేస్తే గిరిజనబిడ్డకు ఉన్నత విద్య అభ్యసించే అవకాశం దక్కుతుందని తల్లిదండ్రులు ఆశతో ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు. జిల్లా కేంద్రానికి 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామంలోనే రాముల కుటుంబం ఉంటోంది. రెక్కాడితేగానీ డొక్కాడని కుటుంబం. ముగ్గురూ ఆడపిల్లలే అయినా వారిని ఉన్నత చదువులు చదివించారు.

### పేదరికమే ఉన్నత విద్యకు అడ్డు..

రాములు-సరోజ దంపతులు రెక్కలు ముక్కలు చేసుకుంటూ పిల్లలను పెంచి పెద్ద చేశారు. ఇద్దరు కూతుళ్లను డిగ్రీ వరకు చదివించారు. చిన్న కూతురు కూడా బాగా చదవి జేఈఈలో ఉత్తమ ర్యాంకు సాధించింది. పై చదువులు చదవాలన్న ఆశతో జేఈఈ ఎంట్రన్స్ ఎగ్జామ్ రాసి మంచి ర్యాంకు సాధించింది. అయితే కటిక పేదరికంతో తండ్రి ఫీజు కట్టలేడని తెలిసి మేకల కాపరిగా మారింది. ఎవరన్నా దాతల సహకారంతో పై చదువులు చదవాలని ఆశతో ఎదురు చూస్తుంది.

### స్పందించిన సీఎంవో..

మధులత పరిస్థితిపై మీడియాలో కథనాలు వచ్చాయి. దీనికి స్పందించిన సీఎంవో వెంటనే విద్యార్థిని వివరాలు ఆరా తీసింది. తర్వాత ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి మధులతకు తక్షణ సాయంగా రూ.1.50 లక్షలు అందించాలని ఆదేశించారు. పేదరికంతో ఉన్నత చదువులకు దూరమయ్యే విద్యార్థులకు ఈ సాయం కొనసాగించాలని స్పష్టం చేశారు. సీఎం సహాయంతో మధులత ఐఐటీ చదివే అవేందుకు మార్గం సుగమమైంది. పలువురు దాతలు కూడా విద్యార్థిని చదువుకు ఆర్థికసాయం అందించేందుకు ముందుకు వస్తున్నారు.

# బాలకృష్ణ సినిమాను బ్యాన్ చేసిన కేంద్ర ప్రభుత్వం?



నందమూరి బాలకృష్ణ గురించి ప్రత్యేక పరిచయాలు అవసరంలేదు. తన తండ్రి, దివంగత నందమూరి తారకరామారావు వారసుడిగా సినీ పరిశ్రమలోకి ప్రవేశించి 50 సంవత్సరాలుగా పరిశ్రమలో కొనసాగుతున్నారు. అగ్ర కథానాయకుల్లో ఒకరిగా ఉండి అభిమానులను అలరిస్తున్నారు. తన కెరీర్ లో ఎప్పుడూ లేనివిధంగా అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి చిత్రాలతో హ్యాట్రిక్ కొట్టి తన 109వ సినిమాలో కూడా హుషారుగా నటిస్తున్నారు. దీనికి కొల్లి బాబీ దర్శకుడు. ఈ ఏడాది విజయ దశమికి విడుదల కాబోతోంది. 50 ఏళ్లు పూర్తిచేసుకోబోతున్న బాలయ్య వచ్చేనెల 29వ తేదీతో సినీ పరిశ్రమలోకి అడుగు పెట్టి 50 సంవత్సరాలు పూర్తిచేసుకోబోతున్న అరుదైన వ్యక్తిగా నిలవబోతున్నారు. ఈ సందర్భంగా తెలుగు చిత్ర పరిశ్రమ బాలకృష్ణను ఘనంగా సత్కరించబోతోంది. బాలయ్య తొలి చిత్రం తాతమ్మ కల అనేక వివాదాలకు నిలయంగా నిలిచింది. దానికి సంబంధించిన విశేషాలను తెలుసుకుందాం. ఏదైనా ఒక వర్గం లేదంటే ఎవరివైనా మనోభావాలు దెబ్బతినేలా సినిమాను తీస్తే కేంద్ర ప్రభుత్వం లేదంటే రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాన్ చేసిన సందర్భాలు మనదేశంలో చాలావున్నాయి.

పోటాపోటీగా నటించిన ఎన్టీఆర్-భానుమతి

సీనియర్ ఎన్టీఆర్ తాతమ్మకలను స్వీయ దర్శకత్వంలో తీయడంతోపాటు ఆయనే హీరోగా, భానుమతి హీరోయిన్ గా నటించింది. ఈ చిత్రం విడుదలై అర్థ శతదినోత్సవం జరుపుకున్న తర్వాత కేంద్రం బ్యాన్ చేసింది. దీనిపై ఎన్టీఆర్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తర్వాత కేంద్రం సూచనలకు అనుగుణంగా కొన్ని మార్పు చేర్పులు చేసి 1975 సంక్రాంతికి మళ్లీ విడుదల చేసి బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్నారు. మళ్లీ విడుదలైనప్పుడు అదనంగా కలర్ ఓ పాటను కలపడంతోపాటు సినిమా చివరలో ముసలవ్వ భర్త పాత్రగా ఎన్టీఆర్ వృద్ధుడి పాత్రను అద్భుతంగా పోషించారు.

### భగవంతుడి నిర్ణయానికి వ్యతిరేకంగా ఉండకూడదు

ఈ సినిమా అంత వివాదాలకు కారణమవడానికి కారణం ఏమిటంటే.. భగవంతుడు మనకి సంతానాన్ని ప్రసాదిస్తున్నాడు.. దానికి వ్యతిరేకంగా మనం కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకోవడం అనేది విరుద్ధమని చెప్పింది. అంతేకాకుండా భూ గరిష్ట చట్టాన్ని కూడా ఈ సినిమా వ్యతిరేకించింది. ఈ రెండు అంశాల్లో ప్రధానంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల అంశాంపైనే కేంద్ర ప్రభుత్వం బ్యాన్ విధించింది. ఈ సినిమాలో ఎన్టీఆర్-భానుమతి పోటీపడి నటించారు. తర్వాత ఎన్టీఆర్-బాలయ్య నటించి శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర సినిమా కూడా నిషేధానికి గురవగా అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్ దీన్ని విడుదల చేయగా సంచలన విజయాన్ని అందుకుంది.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనేది భయంకరమైన చట్టం



భూ పట్టాదారు (ల్యాండ్ టైటిలింగ్ ) చట్టం అమల్లోకి వచ్చి ఉంటే ప్రజల ఆస్తులు దోచుకునే అవకాశం ఉండేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు చట్టాన్ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. భూ పట్టాదారు చట్టం రద్దు బిల్లుపై బుధవారం శాసనసభలో చర్చ జరిగింది. ఈ చర్చను మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రారంభించారు. ప్రజల హక్కులను హరించేలా బిల్లు కనిపిస్తోందని సత్యప్రసాద్ వ్యాఖ్యానించారు. ఈ చట్టం మరిన్ని భూ వివాదాలకు దారి తీయవచ్చని ఆయన పేర్కొన్నారు. పేద రైతులు సమస్యలు ఎదుర్కొంటే నేరుగా హైకోర్టును ఎలా ఆశ్రయిస్తారని ప్రశ్నించారు. చిన్న చిన్న వివాదాలకు ప్రజలు ఖరీదైన లాయర్లను ఎలా నియమించుకోగలరని ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని అనుసరించి చంద్రబాబు నాయుడు భూ పట్టాల చట్టాన్ని ప్రమాదకరమైన చట్టంగా అభివర్ణించారు. గత ప్రభుత్వం సరైన పరిశీలన లేకుండా ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని, ఫలితంగా అనేక సమస్యలు ఎదురవుతున్నాయని ఆరోపించారు. ఈ చట్టానికి వ్యతిరేకంగా న్యాయవాదులు ఎలా నిరసనలు తెలిపారని, ప్రజలకు అవగాహన కల్పించారని ఆయన గుర్తు చేశారు. భూమి తరతరాలుగా వస్తున్న వారసత్వ సంపద అని ఉద్ఘాటించారు. పట్టాదార్ పాస్‌బుక్‌ను ప్రభుత్వ ముద్రతో అందించడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ముఖ్యమంత్రి ఫొటోతో పట్టాదార్ పాసుపుస్తకాలు జారీ చేయడం తగదని ప్రశ్నించారు. భూ వివాదాలు పెరిగిపోయాయని ఇటీవల జరిగిన భూ సర్వేను కూడా ఆయన ప్రస్తావించారు. భూ పట్టాల చట్టం లోపభూయిష్టంగా ఉందని తేల్చారు. ఈ చట్టానికి సంబందించి తెచ్చిన 512 జీవోను రహస్యంగా ఉంచారని చంద్రబాబు వెల్లడించారు. తాము వచ్చాక చట్టాన్ని రద్దు చేస్తామన్నామని ఇచ్చిన మాట ప్రకారం రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇతర దేశాల్లో ఉన్నవారి భూములు రికార్డులు మార్చితే రెండేళ్ల గుర్తించకపోతే డీమ్డ్ టూ బి అని పెట్టేశారని చంద్రబాబు మండిపడ్డారు.

# వాహనదారులు ఈ కొత్త రూల్



దేశంలో ఎక్కడో అక్కడ రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వార్తలు చదువుతూనే ఉన్నాం. డ్రైవర్లు చేస్తున్న నిర్లక్ష్యం వల్ల ఎంతోమంది అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. ఉదయం ఇంటి నుంచి బయటికి వచ్చిన వాళ్లు తిరిగి ఇంటికి వెళ్తారా? లేదా? అన్న అనుమానాలు కలుగుతున్నాయి. అతి వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అవగాహన లేకుండా మైనర్లు వాహనాలు నడపడం ఇలా ఎన్నో కారణాల వల్ల నిత్యం ఎక్కడో అక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. డ్రైవింగ్ చేసే సమయంలో సెఫ్టీ నియమాలు పాటించకపోవడం వల్ల కూడా ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా వాహనదారులు రూల్స్ పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. ద్విచక్ర వాహనాలు నడిపేవారికి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు విశాఖ పోలీసులు. ఇటీవల సిటీలో ఒకరు మరణిస్తే.. మరో నలుగురు తీవ్రంగా గాయపడుతున్నారు. కొన్నిసార్లు యాక్సిడెంట్ జరిగిన సమయంలో ఇతర వాహనదారులు, పాదాచారులు కూడా ప్రమాదానికి గురవుతున్నారు. వీటన్నింటిని అరికట్టేందుకు కఠిన నియమాలు అమల్లోకి తీసుకువస్తున్నామని తెలిపారు. రహదారుల్లో ప్రమాదాలను అరికట్టేందుకు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి హెల్మెట్ దరించి వాహనాలు నడపాలని రూల్ తీసుకువచ్చినట్లు తెలిపారు. అంతేకాదు ఇకపై వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చునే వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని విశాఖ నగర (ట్రాఫిక్) ఏడీసీపీ శ్రీనివాస రావు అన్నారు. విశాఖ పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు నగరంలో పలు చోట్ల తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఒకప్పుడు విశాఖ నగర పరిధిలో హెల్మెట్ ధరించడం అవసరం లేదని.. కానీ ఇప్పుడు వరుస ప్రమాదాల దృష్ట్యా సిటీలో హెల్మెట్ ధరించాలని కొత్త రూల్ తెచ్చినట్లు పోలీసులు చెబుతున్నారు. ఇందుకోసం విశాఖ నగరంలో ప్రధాన కూడలి అన్ని ప్రాంతాల్లో ఇప్పటికే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. పోస్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. హెల్మెట్ ధరించడం ప్రమాదాలను నియంత్రణకు హై కోర్టు మార్గదర్శకాలు జారీ చేసింది. ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనం నడిపితే పాణాంతకం ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలి సర్టిఫికేషన్ హెల్మెట్లనే వాడాలి బైక్ నడిపే వ్యక్తి గానీ, వెనుక కూర్చున్న వ్యక్తిగాని ఇద్దరిలో ఎవరు హెల్మెట్ పెట్టుకోకున్నా రూ.1035 చలానా విధించబడుతుంది హెల్మెట్ ధరించకుండా బైక్ నడిపి ప్రమాదానికి కారణం అయితే డ్రైవింగ్ లైసెన్స్ మూడు నెలలె సస్పెండ్ అవుతుంది

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com